తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
శనివారం
17 అక్టోబర్ 2026
పేజీలు : 08



- వంటింట్లో నీటిలో, ఆరుబయట బట్టలలో.. ఎక్కడ చూసినా పరిశ్రమల బూడిదనే దర్శనమిస్తున్న వైనం
- చోద్యం చూస్తున్న పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికార యంత్రాంగం
- అమ్యామ్యాలతోనే సరిపెడుతున్నారా..?
- పరిశ్రమలతో నిండిపోయిన గ్రామం ఉక్కిరి బిక్కిరి అవుతున్న ప్రజలు
- ప్రజాభిప్రాయ సేకరణ లేకుండానే వెలుస్తున్న పరిశ్రమలు
- కాలుష్యంపై పోరాడేందుకు సిద్ధమవుతున్న ఎలికట్ట గ్రామస్తులు

# ఎలికట్టను కమ్మేస్తున్న పరిశ్రమల బూడిద



## ఆ గ్రామంలో పరిశ్రమల "పొగా" "బూడిద" తప్ప మారేమీ లేదు

- జనంసాక్షి ప్రచురించింది అక్షరాల సత్యం
- జనంసాక్షి కథనల తర్వాత ఆధారాలను బయటపెట్టిన గ్రామస్తులు

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి: (జనంసాక్షి)



గత రెండు రోజుల క్రితం రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పరిధిలోని ఎలికట్ట గ్రామ శివారులో ఎలాంటి ప్రజాభిప్రాయ సేకరణ లేకుండానే అక్రమంగా వెలిసిన పరిశ్రమలపై అడ్డదిడ్డంగా వదులుతున్న పొగ కాలుష్యంపై జనంసాక్షి ఓ కథనాన్ని ప్రచురించింది పరిశ్రమలతో నిండిపోయిన గ్రామం ఉక్కిరిబిక్కిరి అవుతున్న ప్రజలు కేజీఎఫ్ సినిమాను తలపిస్తున్న ఎలికట్ట గ్రామం అంటూ జనంసాక్షి ప్రచురించిన కథనం సంచలనంగా మారింది ఇదే క్రమంలో గ్రామస్తులు తమ గ్రామం చుట్టు వెలసిన అక్రమ పరిశ్రమల నుండి వెలువడుతున్న పొగ కాలుష్యానికి సంబంధించిన ఆధారాలను బట్టబయలు చేశారు వంటింట్లో త్రాగే నీటిలోకి పరిశ్రమల నుండి వెలువడే పొగ బూడిద కాలుష్యం సైతం వచ్చి పడుతున్న ఆధారాలతో సహా ఆరుబయట వేసిన తెల్లటి బట్టల పైన తెల్లారేసరికి నల్లగా మారుతున్న ఆధారాలను జనంసాక్షికి అందించారు దీంతో జనంసాక్షి ప్రచురించిన కథనాలు అక్షరాల నిజమయ్యాయి ఇంత జరుగుతున్న పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులు ఎందుకు స్పందించడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి ఆమ్యామ్యాలతోనే పరిశ్రమల యాజమాన్యాలతో కుమ్మక్కై అధికారులు కుర్చీల్లో నుండి కదలడం లేదనే విమర్శలు కూడా పెద్ద ఎత్తున వినిపిస్తున్నాయి ఇప్పటికే ఎలికట్ట గ్రామాన్ని కాలుష్య కారక పరిశ్రమలు చుట్టుముట్టేశాయి ఏ గొట్టాల ద్వారా చూసినా పొగ ,బూడిదనే ఎలికట్ట గ్రామస్తుల ఇండ్లలోకి దర్శనమిస్తున్న దుస్థితి నెలకొంది ఇప్పటికే ఆ పొగ కాలుష్యం వల్ల ఎలికట్ట గ్రామస్తులు శ్వాసకోస చర్మ సంబంధిత వ్యాధులతో పరిశ్రమల చుట్టుపక్కల కాలుష్యపు గడ్డిని తిన్న పశువులు మృత్యువాత పడుతున్నాయి చెరువు నీటిలో నీటిని తాగిన గేదేలు మూగజీవులు సైతం మరణించిన ఘటనలు ఎన్నో ఉన్నాయి ఇంత జరుగుతున్న సంబంధిత శాఖ అధికారులు మాత్రం చర్యలు తీసుకోవడం లేదనే విమర్శలు పెద్ద ఎత్తున వినిపిస్తున్నాయి పరిశ్రమల యాజమాన్యాలు ఇచ్చే అమ్యామ్యాలకు అలవాటు పడే సంబంధిత శాఖ అధికారులు చర్యలు తీసుకోవడం లేదనే విమర్శలు వెలువెత్తుతున్నాయి.



## ఎకరాకు రూ.20 లక్షల నుండి రూ.30 లక్షలకు పెంచాలి

- లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా స్థానిక చెరువులను నింపాలి
- గ్రామసభలో ఆర్డీవో అనితకు వినతి పత్రం అందజేసిన రైతులు



లోపలి పేజీలో

## కరెంటు కోతలతో రైతుల గోస

- పంటలకు నష్టం జరిగితే పరిహారం చెల్లించాలి
- రైతులకు నాణ్యమైన విద్యుత్ అందించడంలో ప్రభుత్వం విఫలం
- విద్యుత్ అధికారుల తీరుపై బీఆర్ఎస్ నాయకుల ఆగ్రహం
- మీడియా సమావేశంలో రైతుల సమస్యలపై ప్రభుత్వానికి ప్రశ్నలు



## ధారూర్ ఎస్ఐ రమేష్‌కు ఘన సన్మానం



**ధారూర్,అక్టోబర్ 16 (జనంసాక్షి)**ధారూర్ పోలీస్ స్టేషన్ నూతన ఎస్ఐగా ఇటీవలె బాధ్యతలు స్వీకరించిన రమేష్‌ను కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ లాల్ అహ్మద్,రుద్రారం సర్పంచ్ ఉలేందర్,అఖిల్ షాబుద్దీన్,హంజాద్‌లు ఎస్ఐ రమేష్‌కు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## నాగసముందర్ పీహెచ్‌సీలో బతుకమ్మ సంబరాలు



**ధారూర్ అక్టోబర్ 16(జనంసాక్షి)**మండల పరిధిలోని నాగసముందర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి డాక్టర్ జ్యోతి ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ జ్యోతితో పాటు వైద్య సిబ్బంది,ఆశా కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొని బతుకమ్మ ఆడుతూ సందడి చేశారు.రంగురంగుల పూలతో బతుకమ్మలను అలంకరించి, ఆటపాటలతో పండుగ వేడుకలను ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు.ఈ కార్యక్రమానికి నాగసముందర్ గ్రామ సర్పంచ్ కోల్లి వెంకటేశ్వర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు కలిసి ఘనంగా జరుపుకోవడంతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పండుగ వాతావరణం నెలకొంది.ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ ప్రభు లింగం,తదితరులు పాల్గొన్నారు.

## మోకిలా పోలీస్‌స్టేషన్‌ను సందర్శించిన డిసిపి యోగేష్ గౌతమ్



**శంకర్ పల్లి, అక్టోబర్ 16 (జనం సాక్షి)**శాంతి భద్రతల పరిరక్షణకు పోలీసులు చిత్తశుద్ధితో కృషి చేయాలని చేవెళ్ల డిసిపి యోగేష్ గౌతమ్ సూచించారు.శంకర్ పల్లి మండలం మోకిలా పోలీస్ స్టేషన్ ను ఆయన శుక్రవారం సందర్శించారు.కేసుల పూర్వాపరాలను అడిగి తెలుసుకున్నారు. దోపిడీలు, దొంగతనాలు, గంజాయి,రోడ్డు ప్రమాదాలు తదితర కేసులు ఎన్ని నమోదు అయ్యాయి?ఎన్ని కేసులు ఛేదించారు? దొంగతనాల నివారణకు గస్తీ ముమ్మరం చేయాలని ఆదేశించారు.దసరా పండుగ సమీపిస్తున్నందున ప్రజలు సొంత ఊర్లకు వెళ్లే అవకాశాలు ఉన్నందున వారికి ముందస్తు జాగ్రత్తలు వారిని అప్రమత్తం చేయాలని సూచించారు.ఆయన వెంట చేవెళ్ల ఏసీపీ కిషన్,మోకిలా ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ రెడ్డి ఎస్సైలు సిబ్బంది ఉన్నారు.

## ఏఐఎల్‌యూ రంగారెడ్డి జిల్లా కోర్టు నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక





**హయత్ నగర్, అక్టోబర్ 16 (జనం సాక్షి)**రంగారెడ్డి జిల్లా కోర్టులో ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ (ఏఐఎల్‌యూ) కమిటీని ఈ నెల 15న ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. టి. సంధ్య అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి యూనియన్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు అబ్బగాని వెంకటేశ్వర్లు, ప్రభాకర్ హాజరయ్యారు.కమిటీ అధ్యక్షురాలిగా టి. సంధ్య, ప్రధాన కార్యదర్శిగా కె. రామచందర్ ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా చౌడా కుమారి, బాపు భీమ్‌రావు, కొమరయ్య, సంయుక్త కార్యదర్శులుగా బి. శ్రీదేవి, ఎ. రాజిత, కందుకూరి నరసింహ చారి, కోశాధికారిగా ప్రవీణ్‌ను ఎన్నుకున్నారు. నూతన కమిటీ న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి, వారి హక్కుల పరిరక్షణకు కృషిచేయాలని ఆకాంక్షించారు.

# అరిస్టాటిల్ పీజీ కళాశాలలో బతుకమ్మ సంబరాలు



**మొయినాబాద్, అక్టోబర్ 16, జనంసాక్షి:**చిల్కూర్‌లోని అరిస్టాటిల్ పీజీ కళాశాలలో బతుకమ్మ సంబరాలను విద్యార్థులు ఉత్సాహంగా, సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినులతో పాటు విద్యార్థులు కూడా బతుకమ్మల తయారీ పోటీలో చురుకుగా పాల్గొన్నారు. వివిధ రకాల రంగురంగుల పూలతో అందమైన బతుకమ్మలను తయారుచేసి తమ సృజనాత్మకతను, సమష్టి కృషిని ప్రదర్శించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల గొప్పతనాన్ని విద్యార్థులకు తెలియజేయడంతో పాటు, కులమతాలకు అతీతంగా ఐక్యత, సమానత్వం, సామరస్య భావాలను పెంపొందించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు. వివిధ నేపథ్యాలకు చెందిన విద్యార్థులు కలిసికట్టుగా పాల్గొనడం ద్వారా భిన్నత్వంలో ఏకత్వం అనే సందేశాన్ని చాటిచెప్పారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎల్. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, బతుకమ్మ పండుగ కేవలం ఒక పండుగ మాత్రమే కాదని, అది తెలంగాణ సంస్కృతి, ఐక్యత, ఆత్మీయతలకు ప్రతీక అని పేర్కొన్నారు. కులం, మతం, ప్రాంతం వంటి భేదాలకు అతీతంగా విద్యార్థులు పాల్గొనడం అభినందనీయమని అన్నారు. ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థుల్లో పరస్పర గౌరవం, సామాజిక సామరస్యం, సమానత్వ భావనలను పెంపొందిస్తాయని తెలిపారు. తెలంగాణ సంప్రదాయాలను గర్వంగా భావిస్తూ, వాటిని భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థులను ఆయన అభినందించారు. ఈ బతుకమ్మ సంబరాలు కళాశాల ప్రాంగణంలో ఆనందోత్సాహాలను నింపుతూ, తెలంగాణ సంస్కృతిపై గౌరవాన్ని, విద్యార్థుల్లో ఐక్యతా భావాన్ని మరింత బలోపేతం చేశాయి. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సరస్వతి దేవి రూపంలో అమ్మవారి దర్శనం

### అన్నదానం మహాప్రసాదంతో సమానం

### భవానీ మాలధారులకు భోజన వితరణ చేసిన తుప్పగూడెం పద్మారెడ్డి



**కొందుర్గు జనంసాక్షి:** గ్రామంలోని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయ ప్రాంగణంలో నిర్వహిస్తున్న దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం అమ్మవారు శ్రీ సరస్వతీ దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు ఆలయానికి తరలివచ్చి ప్రత్యేక కుంభాభిషేకం పూజల్లో పాల్గొన్నారు. ఆలయ ప్రాంగణం భక్తుల సందడితో ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకుంది. అన్నదానం ఎంతో పవిత్రమైన సేవ అని, అన్నాన్ని అమ్మవారి ప్రసాదంగా భావించి భక్తులకు అందించాలని తుప్పగూడెం పద్మారెడ్డి అన్నారు. దేవి శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని కొందుర్గు శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయ ప్రాంగణంలో దుర్గామాత భవానీ మాలధారణ చేసిన భక్తులకు ఆయన భోజన వితరణ చేశారు. ఈ సందర్భంగా భవానీ మాలధారులకు భోజన వసతి కల్పించిన తుప్పగూడెం పద్మారెడ్డి మాట్లాడుతూ, అన్నదానం చేయడం ఎంతో పుణ్యప్రదమైన కార్యక్రమమని పేర్కొన్నారు. ఆకలితో ఉన్నవారికి అన్నం పెట్టడం కంటే గొప్ప సేవ మరొకటి లేదని, భక్తులకు అందించే అన్నాన్ని అమ్మవారి మహాప్రసాదంగా భావించాలని అన్నారు. అమ్మవారి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. దేవి నవరాత్రి ఉత్సవాలు భక్తిభావాన్ని పెంపొందించడంతో పాటు సేవాభావం, ఆధ్యాత్మిక చింతనను చాటిచెబుతున్నాయని పేర్కొన్నారు. నవరాత్రి ఉత్సవాల సందర్భంగా భక్తులకు అన్నదానం చేయడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

# రాజకీయ విభేదాలు లేవు, ఇంట్లో దీపారాధన కార్యక్రమమే కారణం

### మున్సిపల్ చైర్పర్సన్ నీరజా బాల్ రెడ్డి



**తాండూరు అక్టోబర్ 16(జనంసాక్షి)** ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డితో తనకు ఎలాంటి విభేదాలు లేవని మున్సిపల్ చైర్పర్సన్ పట్లోళ్ల నీరజా బాల్ రెడ్డి స్పష్టం చేశారు.తాండూరు పట్టణంలోని సద్గురు పోట్లి మహరాజ్ దేవాలయ ప్రాంగణంలో గురువారం జరిగిన నూతన వ్యాపార సముదాయాల ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అయితే ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్పర్సన్ నీరజా బాల్ రెడ్డి గైర్హాజరు కావడంతో రాజకీయ వర్గాల్లో చర్చ మొదలైంది.ఈ నేపథ్యంలో ఆమె స్పందిస్తూ ఇంట్లో నవరాత్రుల సందర్భంగా దీపం పెట్టే కార్యక్రమం ఉండటంతోనే ప్రారంభోత్సవానికి హాజరుకాలేకపోయాను. తన గైర్హాజరును రాజకీయ విభేదాలకు ముడిపెట్టి ప్రచారం చేయడం సరికాదు. వ్యక్తిగత, కుటుంబ కార్యక్రమాల కారణంగా హాజరుకాలేకపోవడాన్ని రాజకీయాలకు ఆపాదించ వద్దు. అనవసరంగా రాజకీయ చిచ్చు పెట్టే ప్రయత్నాలు చేయొద్దని పేర్కొన్నారు.చైర్పర్సన్ గైర్హాజరుపై జరుగుతున్న ప్రచారాన్ని ఏఎంసీ మాజీ చైర్మన్ పట్లోళ్ల బాల్ రెడ్డి సైతం ఖండించారు. ఇంట్లో నవరాత్రుల సందర్భంగా దీపం పెట్టే కార్యక్రమం ఉండటంతోనే ఆమె ప్రారంభోత్సవానికి వెళ్లలేకపోయారని తెలిపారు. ఈ విషయాన్ని రాజకీయ విభేదాలుగా చిత్రీకరించడం సరికాదని అన్నారు.

# శ్రీ శ్రీ వాణి కంపెనీ ప్రారంభోత్సవంలో నాయకులు

### పంచవటి కాలనీలో పేపర్ ప్లేట్స్, డిస్పోజబుల్ వస్తువుల తయారీ సంస్థ ప్రారంభం




**బోడుప్పల్-జనంసాక్షి::**మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ 9వ డివిజన్ పరిధిలోని మేడిపల్లి పంచవటి కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ శ్రీ వాణి పేపర్ ప్లేట్స్ అండ్ డిస్పోజబుల్ ఐటమ్స్ కంపెనీ ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి 9వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు కాటపాక కుమార్,కాంగ్రెస్ సీనియర్ నాయకులు బండీ సతిష్ గౌడ్, 9వ డివిజన్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు పంగ రాజు, ముఖ్య అతిథులుగా హాజరై నూతన సంస్థను ప్రారంభించారు. అనంతరం కంపెనీ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, నూతనంగా వ్యాపార రంగంలోకి అడుగుపెడుతున్న పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించడం ద్వారా స్థానికంగా ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని పేర్కొన్నారు. చిన్నతరహా పరిశ్రమలు ఆర్థికాభివృద్ధికి దోహదపడటంతో పాటు, స్థానిక యువతకు ఉపాధి కల్పించడంలో కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. వ్యాపార రంగంలో కొత్త ఆలోచనలతో ముందుకు వచ్చే ఔత్సాహికులకు ప్రోత్సాహం అందించాలని అభిప్రాయపడ్డారు.మేడిపల్లి పంచవటి కాలనీలో ప్రారంభమైన శ్రీ శ్రీ వాణి పేపర్ ప్లేట్స్ అండ్ డిస్పోజబుల్ ఐటమ్స్ కంపెనీ వ్యాపార రంగంలో మంచి గుర్తింపు సాధించాలని, నాణ్యమైన ఉత్పత్తులతో వినియోగదారుల ఆదరణ పొందుతూ మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో కంపెనీ నిర్వాహకులు, స్థానిక నాయకులు, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

# నందివాగు ప్రాజెక్టు శిఖం భూమిని ఆక్రమించిన భూ బకాసురుడు

### చెరువులను సైతం ఆక్రమిస్తున్న, చోద్యం చూస్తున్న నీటిపారుదల శాఖ అధికారులు



**మోమిన్ పేట అక్టోబర్ 16. (జనం సాక్షి)** మోమిన్ పేట మండల పరిధిలోని నంది వాగు ప్రాజెక్టు కుడి కాలువ పక్క 85 సర్వేనెంబర్ గల భూమిలో హైదరాబాద్ కు చెందిన భూ బకాసురుడు, మోమిన్ పేట మండలం లోని కాసులాబాద్ గ్రామానికి చెందిన రైతుల వద్ద 30 గుంటల భూమిని కొనుగోలు చేశారు. కొనుగోలు చేసిన భూమికి అదనంగా ఒక్క ఎకరా 10 గుంటల భూమిని నంది వాగు ప్రాజెక్టు శిఖం భూమిని కబ్జా చేసి దర్జాగా ఫామ్ హౌస్ పేరు అజూరే 21 రిసార్ట్ గా పేరు పెట్టి నిర్మించుకున్నారు. ప్రతినిత్యం ఆ ఫామ్.హౌస్., పర్యాటకులు వస్తు పోతున్నారు. మండలానికి సమీపంలో ఉన్నప్పటికీ , రెవెన్యూ శాఖ అధికారులు, పోలీసు యంత్రాంగం, నీటిపారుదల శాఖ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరించడం గమనార్హం. ఈ ఫార్మ్ హౌస్ చెరువు శిఖం భూమి సమీపంలో ఉన్నప్పటికీ నీటిపారుదల శాఖ నుండి ఎలాంటి అనుమతులు తీసుకోకుండా ఫామ్ హౌస్ నిర్మించుకున్నారు. ఫామ్ హౌస్ లో తన కార్యకలాపాలను కొనసాగిస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఏది ఏమైనా గ్రామ సమీపంలో ఉన్న నంది వాగు ప్రాజెక్టు శిఖం భూమిని కబ్జా చేస్తే ప్రభుత్వ అధికారులు స్పందించకపోవడం ఏమిటని పలువురు గ్రామస్తులు చర్చించుకుంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ జిల్లా స్థాయి అధికారులు నంది వాగు ప్రాజెక్టు శిఖం భూమిని కబ్జాకారుల కోరల నుండి దక్కించాలని, కాసుల బాద్ గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. లేనిపక్షంలో గ్రామస్తులతో కలిసి జిల్లా కలెక్టర్ కు, నీటిపారుదల శాఖ అధికారులను కలిసి కార్యాలయాలను ముట్టడిస్తామని హెచ్చరించారు.. ఈ విషయమై సంబంధిత నీటిపారుదల శాఖ ఏ ఈ రవితేజ వివరణ అడిగితే పలుమార్లు రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకువెళ్లామని అయినప్పటికీ వారు స్పందించలేదని సమాధానం చెప్పారు. చెప్పారు.

## నిలిచి గెలిస్తేనే ఘనత- ఆత్మహత్యల నివారణ కమిటీ చైర్మన్ డాక్టర్ పరికిపండ్ల అశోక్



**తాండూరు అక్టోబర్ 16(జనంసాక్షి)**జీవితం జీవించడానికే, ఆత్మహత్యలకు పాల్పడవద్దని, కష్టాలు ఎదురై నప్పుడు ధైర్యంతో ఎదుర్కొని ముందుకు సాగాలని, వైఫల్యాలను వెక్కిరించి అఘాయిత్యాల ఆలోచనను మానుకొని ఆత్మస్థైర్యంతో ముందుకు సాగిన మనిషి పరిపూర్ణుడు అవుతాడని ఆత్మహత్యల నివారణ కమిటీ చైర్మన్ డాక్టర్ పరికిపండ్ల అశోక్ పిలుపునిచ్చారు శుక్రవారం తాండూరు లో ప్రముఖ సామాజికవేత్త వెంకట్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సాహిత్య కార్యక్రమంలో డాక్టర్ పరికిపండ్ల అశోకు రచించిన "నిలిచి గెలిస్తేనే ఘనత" పుస్తకాన్ని సీనియర్ జర్నలిస్టులు. గోపాల్ రెడ్డి నరసయ్య కబయిత్రి మొల్ల కళావేదిక ఫౌండర్ అధ్యక్షులు ఖజఎ వెంకట్ తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఖజఎవెంకట్ మాట్లాడుతూ ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ గత 20 సంవత్సరాలుగా రెండు తెలుగు రాష్ట్రాల్లో ఆత్మహత్య నివారణ పై పనిచేస్తూ 28 మందిని కాపాడటం అభినందనీయమని, సంస్థ అధినేత డాక్టర్ అశోక్ వారి అనుభవాలను రంగరించి పుస్తకాన్ని రాయడం సమాజ హితం అని పేర్కొన్నారు.ఈ సందర్భంగా పుస్తక రచయిత ఆత్మ హత్యల నివారణ కమిటీ చైర్మన్ మరియు సైకాలజిస్ట్ డాక్టర్ అశోక్ మాట్లాడుతూ ఆత్మహత్య ప్రయత్నం చేసుకునే వ్యక్తుల పట్ల, సమాజం స్వాంతన చేకూర్చి మానసిక ధైర్యాన్ని నింపాలని, తనకి ఎవరూ లేరనే, అగాధాన్ని పూడ్చే ప్రయత్నంతో భరోసా నింపాలని, కష్టాల్లో ఉన్న వ్యక్తికి తనకు ఉన్న అన్ని దారులు మూసుకుపోయినప్పుడే ఆత్మహత్య ప్రయత్నం అనే దారి తెరుచుకుంటుందని, ఆ ప్రమాదకర క్షణంలో మేమున్నామంటూ భరోసానిస్తే బయటపడతారనీ తెలిపారు.ఈ కార్యక్రమంలో రఘునందన్ ,రమేష్ లతో పాటు, సాహిత్య అభిమానులు, పద్మశాలి సంఘం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# శిథిలావస్థలోకి మర్పల్లి రైతు వేదిక

### వ్యవసాయ శాఖ అధికారుల అలసత్వంతో ప్రజాధనం వృధా




**మర్పల్లి అక్టోబర్ 16 (జనం సాక్షి)** రైతులకు వ్యవసాయ సాగులో సూచనలు సలహాలు వ్యవసాయ శాఖ శాస్త్రవేత్తలు, ఉన్నత అధికారులు ప్రభుత్వం అందించే కీలక సూచనలు నేరుగా రైతులకు అందే విధంగా ప్రతి మండలంలో క్లస్టర్ వైజ్ గా గ్రామాలను విభజించి ప్లాస్టర్కు ఒక రైతు వేదిక, సుమారు 22 లక్షల వ్యయంతో నిర్మించారు. ఈ రైతు వేదికల ద్వారా మండలంలో రైతుల సమావేశాలు, అధికారుల సూచనలు ఇచ్చేందుకు ఎంతో కీలకంగా మారాయి. వ్యవసాయ శాఖ అధికారులు అయితే వేదికలను పర్యవేక్షించి ఎప్పటికప్పుడు వాటిని శుభ్రంగా ఉంచి రైతులకు ఉపయోగంగా ఉండేటట్లు చర్యలు తీసుకోవాలి. దీనికి విరుద్ధంగా వ్యవసాయ శాఖ అధికారుల పర్యవేక్షణ లోపంతో రైతు వేదికలు పిచ్చి మొక్కలతో, విష సర్పాల కు నీలయంగా మారుతున్నాయి. ఇందుకు నిదర్శనం వికారాబాద్ జిల్లా మర్పల్లి మండల కేంద్రంలో నిర్మించిన రైతు వేదికనే..! గత ప్రభుత్వ ఆయాంలో నిర్మించిన రైతు వేదిక అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో పిచ్చి మొక్కలు నిండి శిథిలావస్థలోకి చేరుతుంది. దీంతో రైతులకు రైతు వేదిక ద్వారా అందించాల్సిన సేవలు అందడం లేదని రైతులు ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులకు తెలియజేయాల్సి ఉన్నప్పటికీ ఇప్పటివరకు మండల కేంద్రంలో వీడియో కాన్ఫరెన్స్ సదుపాయం కల్పించకపోవడంతో రైతులకు ప్రభుత్వం అందిస్తున్న పథకాల అవగాహన లేదు. పంటల సాగులో మెలుకువలు, రైతుల సబ్సిడీ ఇతర అంశాలను ఎప్పటికప్పుడు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తెలియజేస్తూ ఉంటారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో వీడియో కాన్ఫరెన్స్ సదుపాయం లేకపోవడంతో రైతులకు తీవ్ర నష్టం వాటిల్లుతుంది. వ్యవసాయ శాఖ అధికారులు మాత్రం రైతు వేదికపై కన్నెత్తి చూడడం లేదు. దీంతో త్వరలోనే శిథిలావస్థలోకి చేరడం ఖాయమని పలు రైతులు ఆందోళన చెందుతున్నారు. ప్రజా సొమ్ము వృధా అయిపోతుందని దీనికి అధికారుల నిర్లక్ష్యమే కారణమని పలువు రైతులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా వ్యవసాయ శాఖ అధికారులు స్పందించి రైతు వేదికను సందర్శించి పరిశుభ్రంగా చేసి రైతులకు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని పలువురు రైతులు కోరుతున్నారు.

## ఘనంగా నిర్వహిస్తున్న దేవీ నవరాత్రులు



**అంబర్పేట్ అక్టోబర్ 16 (జనం సాక్షి)**హిందువులు అత్యంత పవిత్రంగా జరుపుకునే ముఖ్యమైన పండుగలు దేవి నవరాత్రులు ఒకటి అశ్వయుజ మాస శుద్ధ పాడ్యమి నుండి తొమ్మిది రోజులపాటు దుర్గాదేవిని వివిధ రూపాల్లో పూజిస్తారని బిజెపి లీడర్ యశ్వంత్ అన్నారు. అంబర్పేట్ పటేల్ నగర్ ప్రేమ్ నగర్ లోని బిజెపి జెండా వద్ద నిర్వహించిన దేవీ నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొని, అమ్మవారి ని తొమ్మిది అవతారాలలో అలంకరిస్తారని తెలిపారు. ప్రతి హిందువు అమ్మవారి కి పూజలు చేసి అమ్మవారి దయను,కృపను ,ఆశీస్సులను పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో సురేష్, శ్యాం బబ్బి మొదలగువారు పాల్గొన్నారు.

## దసరా పండుగ సందర్భంగా తాండూర్ డిపో నుంచి ప్రత్యేక బస్సులు

### డిపో మేనేజర్ ప్రవీణ్ కుమార్



**తాండూరు అక్టోబర్ 16(జనంసాక్షి):** దసరా పండుగను పురస్కరించుకొని ప్రయాణికుల సౌకర్యార్థం తాండూర్ డిపో నుంచి ప్రత్యేక బస్సులను నడపనున్నట్లు డిపో మేనేజర్ ప్రవీణ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.దసరా పండుగ సందర్భంగా ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకొని తాండూర్--హైదరాబాద్ మరియు తాండూర్--మహబూబ్‌నగర్ మార్గాల్లో ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.ఈ ప్రత్యేక బస్సులు 16.10.2026 నుంచి 19.10.2026 వరకు, అలాగే 22.10.2026 నుంచి 24.10.2026 వరకు నడపబడతాయని తెలిపారు.ప్రయాణికులు ఈ ప్రత్యేక బస్సుల సౌకర్యాన్ని వినియోగించుకొని తమ ప్రయాణాలను సురక్షితంగా, సౌకర్యవంతంగా సాగించాలని డిపో మేనేజర్ ప్రవీణ్ కుమార్ కోరారు.

## సుస్థిర ప్యాకేజింగ్‌పై టీజీ-ప్యాక్‌కాన్ 2006లో చర్చలు




**ఖైరతాబాద్, అక్టోబర్ 16 (జనం సాక్షి) :** ప్యాకేజింగ్ రంగంలో సుస్థిరత, ఆవిష్కరణలు, రీసైక్లింగ్, ఆటో మేషన్,ఎగుమతి పోటీతత్వాన్ని పెంపొందించడంపై సీఐఐ తెలంగాణ ఆధ్వర్యంలో శుక్రవారం హైదరాబాద్‌లో నిర్వహించిన టీజీ-ప్యాక్‌కాన్ 2026లో చర్చించారు. సీఐఐ తెలంగాణ ఛైర్మన్ ఎం.గౌతమ్ రెడ్డి, టీజీ-ప్యాక్‌కాన్ ఛైర్మన్, ఎకోబ్లిస్ ఇండియా సీఎండీ ఏవీపీఎస్ చక్రవర్తి, ఏపీఈడీఏ ప్రాంతీయ అధిపతి ఆర్.పి. నాయుడు, సీడీఎస్‌సీఓ డిప్యూటీ డ్రగ్స్ కంట్రోలర్(ఇండియా) డా.నరేంద్రన్, సీఐఐ తెలంగాణ వైస్ ఛైర్మన్ గౌరవ్ మహేశ్వరి పాల్గొని పర్యావరణహిత ప్యాకేజింగ్, ఔషధ నాణ్యత, ఆహార భద్రత, ప్రపంచ మార్కెట్లకు అనుగుణమైన ప్రమాణాల ఆవశ్యకతను వివరించారు. సుస్థిర పదార్థాలు, వలయాకార ఆర్థిక వ్యవస్థ, నియంత్రణ ప్రమాణాలు, డిజిటల్ సరఫరా గొలుసులపై సదస్సులో చర్చలు జరిగాయి.

## సాయిపూర్ బోనం గుడి దగ్గర దుర్గామాతకు పూజలు

### మున్సిపల్ ఛైర్‌పర్సన్ పట్లోళ్ల నీరజా బాల్ రెడ్డి ఆధ్వర్యంలో పూజా కార్యక్రమం అనంతరం అన్నదానం



**తాండూరు అక్టోబర్ 16(జనంసాక్షి)**పట్టణంలోని సాయిపూర్ బోనం గుడి దగ్గర శుక్రవారం మున్సిపల్ ఛైర్‌పర్సన్ పట్లోళ్ల నీరజా బాల్ రెడ్డి దుర్గామాతకు ప్రత్యేక పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తిశ్రద్ధలతో అమ్మవారిని పూజించి, ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా భక్తుల కోసం అన్నదాన కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు. దైవభక్తితో పాటు సేవాభావాన్ని చాటుతూ అన్నదాన కార్యక్రమం నిర్వహించడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.దుర్గామాత పూజా కార్యక్రమం, అన్నదాన కార్యక్రమం భక్తి వాతావరణంలో కొనసాగాయి

## బొంరాస్‌పేట విద్యుత్ కార్యాలయంలో ఆయుధ పూజ



**బొంరాస్ పేట, అక్టోబర్ 16 (జనం సాక్షి):** మండల కేంద్రంలోని విద్యుత్ కార్యాలయంలో శుక్రవారం సిబ్బంది దసరా నవరాత్రులను పురస్కరించుకొని ఆయుధ పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. విద్యుత్ సరఫరా కు ఉపయోగపడే భారీ ట్రాన్స్ఫార్మర్లు,కంట్రోల్ ప్యానెల్స్, జనరేటర్లు, హైవోల్టేజ్ బ్యాటరీలకు ప్రత్యేక అలంకరణతో కూడిన పువ్వులు, మామిడి ఆకుల తోరణాలు కట్టి పూజించారు. విద్యుత్తు రంగంలో పనిచేసే సిబ్బంది నిరంతరం ప్రాణాలతో కూడిన ప్రమాదకరమైన విధులు నిర్వహించే సిబ్బందికి ఎలాంటి ప్రమాదాలు జరగకుండా కాపాడాలని దుర్గామాతను వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో లైన్ మెన్ లు హనుమంతురావు,గోపాల్ పవర్, వెంకటయ్య, అనంతం, లక్ష్మయ్య,గోపాల్,రమేష్,మాన్య,సుదర్శన్,బాబు,జనార్దన్,శేఖర్,దినేష్,మల్లేష్,రవి,కొట్యా,రతన్,మల్ రెడ్డి ఉన్నారు.

## సరస్వతి దేవిగా అమ్మవారు



**మహేశ్వరం,అక్టోబర్ 16(జనంసాక్షి)** :మహేశ్వరం మండల కేంద్రంలోని శివగంగ రాజరాజేశ్వరి దేవి ఆలయం లో దేవి నవరాత్రి ఉత్సవాలు వైభవం జరుగుతున్నాయి. శుక్రవారం అమ్మ వారు సరస్వతి దేవి రూపంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. ఉదయం నుంచి ఆలయ పూజారులు రాజు, వీరేశం అమ్మవారికి,స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో భక్తులు యజ్ఞ హోమాలు,అన్న ప్రసాదం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ అల్లే కుమార్,ఆలయ పూజారులు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరూ ఎమ్మెల్సీ ఓటు హక్కును నమోదు చేసుకోవాలి

### ఉప సర్పంచ్ కొప్పుల ప్రభు



**మర్పల్లి అక్టోబర్ 16 (జనం సాక్షి)** వికారాబాద్ జిల్లా మర్పల్లి మండల పరిధిలో అర్హులైన ప్రతి ఒక్కరు హైదరాబాద్ రంగారెడ్డి మహబూబ్ నగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కును నమోదు చేసుకోవాలని మర్పల్లి ఉపసర్పంచ్ కొప్పుల ప్రభు అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ 2023 అక్టోబర్ 31 లోపు డిగ్రీ లేదా సమానమైన విద్యా అర్హత పూర్తి చేసి ఉండాలన్నారు. 6 నవంబర్ 2026 లోపు దరఖాస్తుకు చివరి తేదని అధికారులు తెలుపారని అన్నారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తున్న పార్టీ కాంగ్రెస్ పార్టీ అని రాష్ట్రంలో అర్హులైన ప్రతి పేద కుటుంబానికి సంక్షేమ పథకాలు అందిస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని ప్రజలు పూర్తి విశ్వాసంతో ప్రజా ప్రభుత్వం పై ఉన్నారని ఆయన స్పష్టం చేశారు.

## తోట సుజాత రెడ్డి ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు



అల్వాల్, అక్టోబరు 16 (జనంసాక్షి):అల్వాల్ రాజీవ్ విగ్రహం సమీపంలో రైతు సేవా సంఘం చైర్మన్ సతీమణి తోట సుజాత రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆమె నివాస ఆవరణలో ఏర్పాటు చేసిన ఈ వేడుకల్లో ఆడపడుచులు ఉత్సాహంగా పాల్గొని బతుకమ్మలను పేర్చి, ఆటపాటలతో సందడి చేశారు. సంప్రదాయబద్ధంగా బతుకమ్మ పాటలు పాడుతూ పండుగ సంబరాలను ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు.

## కాంగ్రెస్ బలోపేతమే లక్ష్యం.. 2వ డివిజన్ ప్రధాన కార్యదర్శిగా బూడిద వెంకటేష్ నియామకం

### ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

### పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపిన వెంకటేష్



**జవహర్ నగర్, అక్టోబర్ 16: (జనంసాక్షి)**కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ, ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం అందుబాటులో ఉంటానని జవహర్‌నగర్ చంద్రపురి కాలనీకి చెందిన బూడిద వెంకటేష్ తెలిపారు. మేడ్చల్ నియోజకవర్గ పరిధిలోని జవహర్‌నగర్ కార్పొరేషన్ 2వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా తనను నియమించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన డీసీసీ అధ్యక్షుడు వజ్రేష్ యాదవ్‌తో పాటు పార్టీ నాయకత్వానికి బూడిద వెంకటేష్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తనకు అప్పగించిన బాధ్యతను క్రమశిక్షణతో నిర్వర్తిస్తూ, కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు బి. మహేష్ కుమార్ గౌడ్‌లకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా స్థానిక మాజీ సర్పంచ్ కారింగుల శంకర్ గౌడ్, 2వ డివిజన్ చంద్రపురి కాలనీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్‌తో పాటు నియోజకవర్గ మాజీ ప్రజాప్రతినిధులు, స్థానిక కాంగ్రెస్ నాయకులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. పార్టీ అభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తారాబోయే రోజుల్లో డివిజన్ స్థాయిలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడంతో పాటు, ప్రజలకు పార్టీని మరింత చేరువ చేయడమే తన ప్రధాన లక్ష్యమని బూడిద వెంకటేష్ స్పష్టం చేశారు. పార్టీ నాయకులు, కార్యకర్తల సహకారంతో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ, పార్టీ అభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తానని ఆయన తెలిపారు.

## రైతన్నకు కరెంట్ ఇవ్వకుంటే సర్కార్‌తో యుద్ధమే

### షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే వై.అంజయ్య యాదవ్



**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి: (జనంసాక్షి)**ఎల్ నీనో ప్రభావంతో పంటలు ఎండిపోతున్నాయి.. సకాలంలో విద్యుత్ అందించాల్సిన ప్రభుత్వం వేడుక చూస్తుంది.. పంటలు ఎండిపోయి అవస్థలు పడుతున్న రైతులు పండగ ఎలా చేసుకోవాలి.. కనీస ప్రణాళిక లేకుండా ప్రభుత్వాన్ని ఎలా నడిపిస్తున్నారు.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇకనైనా స్పందించాలి.. నష్టపోతున్న అన్నదాతలకు పరిహారం అందించాలి.. లేదంటే సర్కారుపై ఇక యుద్ధమేనని షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే వై .అంజయ్య యాదవ్ అన్నారు. షాద్ నగర్ పట్టణంలోని బీఆర్ఎస్ క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కేవలం అన్నదాతలు మాత్రమే కాదు.. సామాన్యులు జీవించాలన్నా వ్యవసాయం బాగుండాలి. వ్యవసాయం బాగుండాలంటే నీరు, విద్యుత్ సమృద్ధిగా ఉండాలి. అందుకే గతంలో ముఖ్యమంత్రిగా ఉన్న కేసీఆర్ రైతుబంధు ద్వారా ఆర్థిక సాయం, సకాలంలో ఎరువుల పంపిణీ, వ్యవసాయ సమయంలో అతివృష్టి, అనావృష్టి పరిస్థితులను ఎదుర్కొనేందుకు సమీక్షల నిర్వహణ ద్వారా వ్యవసాయాన్ని విజయవంతంగా ముందుకు నడిపించారన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఎల్ నినో ప్రభావం వల్ల పంటలు ఎండిపోతుంటే విద్యుత్ ఇవ్వకుండా రైతుల సహనాన్ని పరీక్షిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కనీసం పంటలకు 25 రోజులు పూర్తిస్థాయిలో కరెంటు ఇచ్చినా వ్యవసాయం బాగుపడుతుందని, అలాంటి సహకారం ప్రభుత్వం నుంచి లేకపోవడం వల్ల మొక్కజొన్న పూర్తిగా ఎండిపోయిందని, వరి చేలు కూడా పాడైపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల ముందే కేసీఆర్ మోసపోతే ఘోషపడతామని చెప్పారని, ప్రస్తుతం అదే జరుగుతుందని అన్నారు. గతంలో కాంగ్రెస్ హయాంలోనే కరెంటు సమస్యలు, ఎరువుల కోసం కొట్టుకోవడం వంటిది జరిగాయని, ఇప్పుడు మళ్లీ అదే పునరావృతం అవుతుందని పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు 24 గంటలు కరెంటు ఇవ్వడంలో ఎప్పుడు కూడా రాజీ పడలేదని, కాంగ్రెస్ వచ్చాక ఆ తేడా స్పష్టంగా తెలుస్తుందని అన్నారు. ఎల్ నీ నో కారణంగా సమస్య ఉత్పన్నం అవుతుందని ముందే తెలిసినప్పటికీ ప్రభుత్వం ముందస్తు ప్రణాళికలు ఎందుకు చేసుకోలేదని ప్రశ్నించారు. శ్రీశైలం, కాళేశ్వరం ద్వారా నీటిని నిలువ చేసుకొని రైతులకు అందించాల్సిన బాధ్యతను కూడా మర్చిపోయారని అన్నారు. సమీక్షల ద్వారా కనీసం అధికారులను అప్రమత్తం కూడా చేయని దుస్థితి నెలకొందన్నారు. 40 లక్షల టన్నుల బొగ్గును మాయం చేసి అవినీతికి పాల్పడిన చరిత్ర కాంగ్రెస్ కే దక్కుతుందన్నారు. హైడ్రో పవర్ లేకపోతే థర్మల్ పవర్ ద్వారా ఎందుకు విద్యుత్ ఉత్పత్తి చేసుకోలేకపోతున్నారని ప్రశ్నించారు. ఇప్పటికే చాలా వరకు నష్టం జరిగిందని కానీ ఎక్కడ ఎంత నష్టం జరిగిందో ఈరోజుకు తెలుసుకోలేకపోయారని వెల్లడించారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరిచి జరిగిన నష్టానికి రైతులకు ఎకరాకు 50 వేలు చొప్పున పరిహారం అందించాలని సూచించారు. కనీసం ఇంకో 20 రోజులైనా 24 గంటలు విద్యుత్ ఇచ్చి అన్నదాతలకు సహకరించాలన్నారు. లేదంటే ఆందోళన తప్పదని హెచ్చరించారు. ఈ మీడియా సమావేశంలో రాష్ట్ర సహకార యూనియన్ మాజీ కార్పొరేషన్ చైర్మన్ రాజా వరప్రసాద్, మాజీ మార్కెట్ చైర్మన్ వంకాయల నారాయణరెడ్డి, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్, మాజీ పీఏసీఎస్ చైర్మన్ విఠల్, మాజీ మున్సిపల్ చైర్మన్ లావణ్య దేవేందర్ యాదవ్, మాజీ జడ్పీటీసీ ఎమ్మె శ్రీలత సత్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి, లక్ష్మణ్ నాయక్, కౌన్సిలర్లు శారద శేఖర్, వసంత శ్రీనివాస్, మహమ్మద్ ఎజాజ్ (అడ్డు), గోపాల్, మాజీ కౌన్సిలర్ జూపల్లి శంకర్, మాజీ సర్పంచులు రాజరామేశ్వర్ రెడ్డి, గోవిందు అశోక్, మాజీ ఎంపీటీసీ బిశ్వ రామకృష్ణ, నాయకులు రెడ్డి నర్సింలు, రవి యాదవ్, నందిగామ శ్రీనివాస్, ప్రేమ్ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## నిజాంపేట్ సర్కిల్ కార్యాలయం వద్ద కార్మికుల శ్రామిక బతుకమ్మ సంబరాలు



**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 16 (జనం సాక్షి)**ప్రగతి నగర్‌లోని సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నిజాంపేట్ సర్కిల్ కార్యాలయం వద్ద శుక్రవారం సీఐటీయూ బాచుపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో కార్మికుల శ్రామిక బతుకమ్మ ఆటపాటల కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. బాచుపల్లి, నిజాంపేట్, ప్రగతి నగర్ ప్రాంతాలకు చెందిన మున్సిపల్ కార్మికులు, సూపర్వైజర్లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. సుమారు రెండు గంటల పాటు ఆటపాటలతో ఈ వేడుకలు ఉత్సాహంగా సాగాయి. ఈ సందర్భంగా నిర్వహించిన సభకు సీఐటీయూ బాచుపల్లి మండల కన్వీనర్ కామ్రేడ్ రాథోడ్ సంతోష్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన నిజాంపేట్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సాబీర్ అలీ మాట్లాడుతూ, దసరా పండుగ సందర్భంగా మున్సిపల్ కార్యాలయం ఎదుట కార్మికులు బతుకమ్మ వేడుకలు నిర్వహించడం సంతోషకరమని అన్నారు. ఈ సందర్భంగా కార్మికులకు దసరా కానుకగా ఈ నెల నుంచి నిజాంపేట్ సర్కిల్ కార్మికులకు కూడా జీహెచ్ఎంసీ కార్మికులతో సమానంగా వేతనాలు చెల్లిస్తామని ప్రకటించారు. గతంలో అమలులో ఉండి మధ్యలో నిలిచిపోయిన సదుపాయాలను కూడా ఈ నెల నుంచి క్రమం తప్పకుండా అందిస్తామని తెలిపారు. కార్మికులు బాధ్యతాయుతంగా విధులు నిర్వహిస్తూ, తమ సమస్యలను కార్మిక సంఘం నాయకుల ద్వారా అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు. మాజీ కార్పొరేటర్, సీనియర్ సీఐటీయూ నాయకులు బి. వెంకటరామయ్య మాట్లాడుతూ, గత 30 సంవత్సరాలుగా కార్మికుల వేతనాల పెంపు, ఇతర హక్కుల సాధన కోసం సీఐటీయూ నిరంతరం పోరాటాలు నిర్వహించిందని తెలిపారు. .ఈ కార్యక్రమంలో సీఐటీయూ సీనియర్ నాయకులు బాల వెంకటేశ్వరరావు, పిచ్చన్న, బాలపిర్, మండల కమిటీ పి. స్వామి మున్సిపల్ యూనియన్ కార్యదర్శి పెంటయ్య, కమిటీ సభ్యులు నర్సింహ, లక్ష్మీ,లిగమ్మ, నాగలక్ష్మి, మణి, బొజ్మ , నరసింహ, మదిలేది, చెన్నయ్య, రాము, మౌనిక మండల నాయకులు, వివిధ ప్రాంతాలకు చెందిన సీఐటీయూ నాయకులు, మున్సిపల్ కార్మికులు, సూపర్వైజర్లు, ఇతరులు పాల్గొన్నారు.

# ట్‌పల్లి గ్రామపంచాయతీని సందర్శించిన ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ చంద్ర కిరణ్

## గ్రామపంచాయతీ నిర్వహణ రికార్డులు, నిధులపై ఆరా



**కోట్‌పల్లి అక్టోబర్ 16(జనంసాక్షి):** మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయాన్ని ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ చంద్ర కిరణ్ సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ వ్యవస్థ పనితీరు, పరిపాలనా విధానాలు, సిబ్బంది బాధ్యతలు, నిధుల సమీకరణ తదితర అంశాలపై ఆయన వివరాలు తెలుసుకున్నారు. గ్రామపంచాయతీలో నిర్వహిస్తున్న వివిధ రికార్డులు, రిజిస్టర్లను పరిశీలించి, వాటి వినియోగం, నిర్వహణ తీరును అడిగి తెలుసుకున్నారు.గ్రామంలో పారిశుద్ధ్య నిర్వహణ, శానిటేషన్ పనుల అమలు తీరుపై కూడా ఆయన ఆరా తీశారు. ప్రజలు నీటిని వృథా చేయకుండా పొదుపుగా వినియోగించాలని విజ్ఞప్తి చేశారు. సింగిల్ ఫేజ్ మోటార్లను వీలైనంత వరకు ఉదయం రెండు గంటలు, సాయంత్రం రెండు గంటలు మాత్రమే వినియోగించాలని సూచించారు. నీటి వృథాను అరికట్టి, అందుబాటులో ఉన్న నీటిని సక్రమంగా వినియోగించుకోవాలని కోరారు.మరోవైపు, ప్రస్తుతం గ్రామపంచాయతీ భవనం శిథిలావస్థకు చేరుకోవడంతో కార్యాలయ నిర్వహణకు ఇబ్బందులు ఎదురవుతున్న విషయాన్ని అధికారులు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. గ్రామంలో ప్రస్తుతం ఖాళీగా ఉన్న ఉర్దూ మీడియం పాఠశాల భవనాన్ని గ్రామపంచాయతీ కార్యాలయానికి వినియోగించుకునే అంశాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి, అనుమతి పొందేందుకు కృషి చేస్తానని ట్రైని డిప్యూటీ కలెక్టర్ చంద్ర కిరణ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధికారి హేమంత్, ఎంపీఓ సురేందర్, పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్‌హెచ్ఎం ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

## బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు




**ముషీరాబాద్, అక్టోబర్ 16 (జనం సాక్షి):**నేషనల్ హెల్త్ మిషన్ (ఎన్‌హెచ్ఎం) ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం ఇందిరాపార్క్ ధర్నా చౌక్‌లో ఎన్‌హెచ్ఎం ఉద్యోగులు నిర్వహించిన మహాధర్నాలో పాల్గొని వారికి సంఘీభావం తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, బస్తీ దవాఖానాల్లో పనిచేస్తున్న సుమారు 17 వేల మంది వైద్యులు, ఏఎన్ఎంలు, పారామెడికల్ సిబ్బంది తమ హక్కుల కోసం ఆందోళన చేయడం బాధాకరమన్నారు. వారిలో 70 శాతం మంది మహిళలు ఉన్నప్పటికీ ప్రసూతి సెలవులు, ఆరోగ్య, జీవిత బీమా, ఉద్యోగ భద్రత వంటి సదుపాయాలు కల్పించకపోవడం అన్యాయమని పేర్కొన్నారు.జీవో నం. 60 ప్రకారం కనీస వేతనాలు అమలు చేయడంతో పాటు, జీవో నం. 1195 నిబంధనల ప్రకారం వేతనాలను సవరించాలని కోరారు. ఆయుష్, ఆయుర్వేదం, హోమియోపతి సహా ఆరోగ్య రంగంలోని ఉద్యోగులందరికీ సమాన పనికి సమాన వేతనం అందించాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్, పార్ట్‌టైమ్ విధానాలతో ఉద్యోగులను కొనసాగించడం వల్ల వారికి ఉద్యోగ భద్రత లేకుండా పోతోందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం ఎన్‌హెచ్ఎం పథకానికి నిధులు విడుదల చేస్తున్నప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తోందని రాంచందర్ రావు ఆరోపించారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి ఎన్‌హెచ్ఎం ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు.

# బార్ లక్కీ డ్రాలో ముగ్గురికి అదృష్టం వరించింది

## బార్ విజేతలు ఎల్గని బిక్షపతి గౌడ్, రవీందర్ రెడ్డి, విజయ్ కుమార్ రెడ్డి



**మొయినాబాద్, అక్టోబర్ 16, జనంసాక్షి:**మొయినాబాద్, చేవెళ్ల బార్లకు లక్కీ డ్రాలో ఎన్నికైన సంబంధించిన వ్యక్తులకు ధ్రువీకరణ పత్రాలను రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ డాక్టర్ కిరణ్మయి అందజేశారు మొయినాబాద్ చేవెళ్ల మున్సిపాలిటీలో మొదటిసారిగా కొత్త బార్ల కేటాయింపుకు నిర్వహించిన లక్కీ డ్రా లో మొయినాబాద్ మండల పరిధిలోని బాకారం గ్రామానికి చెందిన ఎలుగని బిక్షపతి గౌడ్ చేవెళ్ల మండలంలోని మల్కాపూర్ గ్రామానికి చెందిన బి రవీందర్ రెడ్డి కొంగరకలాన్ కు చెందిన విజయకుమార్ రెడ్డి లకు లక్కీ డ్రా లో అదృష్టం వరించింది శుక్రవారం మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని హిమాయత్ నగర్ లో గల పివి కన్వెన్షన్ హాల్లో ఉదయం 11 గంటలకు డ్రా నిర్వహించిన ఈ ప్రక్రియలో రంగారెడ్డి జిల్లా అబ్కారీ శాఖ డిప్యూటీ కమిషనర్ రఘురాం ఫ్యూచర్ సిటీ డిప్యూటీ కమిషనర్ యోగేష్ గౌతమ్ పాల్గొన్నారు లక్కీ డ్రా లో విజేతలు వరించిన వ్యక్తులకు రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ డాక్టర్ కిరణ్మయి కూపన్లు తీసి విజేతలను ప్రకటించారు మొయినాబాద్ చేవెళ్ల మున్సిపాలిటీగా ఏర్పడిన తర్వాత మొట్టమొదటిసారిగా బార్ల కేటాయింపు ఏర్పాటు చేయడం విశేషంగా ప్రజలు చర్చించుకుంటున్నారు మూడు బార్లకు 943 దరఖాస్తులు వచ్చాయని అధికారులు అధికారిక నిబంధనలతో లక్కీ డ్రా నిర్వహించామని వెల్లడించారు. మొయినాబాద్ లోని రెండు నూతన బారులకు సంబంధించిన మొత్తం దరఖాస్తులు 664 కూపన్లు తీయగా మొదటి బార్ కు సంబంధించిన డ్రాలో టోకెన్ నెంబర్ 575 బిక్షపతి గౌడ్కు రెండో డ్రా టోకెన్ నెంబర్ 457 చేవెళ్ల మండలంలోని మల్కారం గ్రామానికి చెందిన రవీందర్ రెడ్డి కి అదృష్టం వరించాయి అదేవిధంగా చేవెళ్ల మున్సిపాలిటీ లోని ఒక బార్కు 277 దరఖాస్తులు అందాయి దరఖాస్తు చేసుకోగా లక్కీ డ్రాలో విజేతగా నిలిచిన టోకెన్ నెంబర్ 211 కొంగరకలాన్ విజయ్ కుమార్ రెడ్డి విజేతగా నిలిచారు ఎటువంటి ఇబ్బందులు జరగకుండా చేవెళ్ల ఆప్కారి శాఖ ఇన్స్పెక్టర్ కల్పన తగుజాగ్రత్తలు తీసుకున్నారు ముఖ్యంగా బార్ల కేటాయింపులో ఒక్కొక్క దరఖాస్తు ఒక లక్ష రూపాయలను దరఖాస్తు రుసుము ప్రభుత్వం నిర్ధారించడంతో మొత్తంగా మూడు బార్లు కలుపుకొని 943 దరఖాస్తులు అన్యాయని ఎక్సైజ్ శాఖ వారికి సుమారు 9 కోట్ల 43 లక్షల ఆదాయం లభించిందని ఆప్కారి శాఖ అధికారులు వెల్లడించారు బార్ల కేటాయింపుకు జరిగిన లక్కీ డ్రా లో విజేతలు ఎంపిక ప్రశాంతంగా జరగడం పట్ల సంబంధిత అధికారులు హర్షం వ్యక్తం చేశారు భద్రత కారణాల దృష్ట్యా హాల్లోకి సెల్ఫోన్ అనుమతి నిరాకరించారు దరఖాస్తు చేసుకున్న వ్యక్తి గాని సంబంధిత వ్యక్తి గాని ఆధారాలతో హాల్లోకి ప్రవేశాలను కల్పించారు

# పెద్దమ్మ తల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు

## నిర్వహించిన మాజీ కార్పొరేటర్ కుటుంబం



**హయత్‌నగర్, అక్టోబర్ 16 (జనం సాక్షి)**దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని హయత్‌నగర్‌లోని శ్రీ శ్రీ శ్రీ పెద్దమ్మ తల్లి ఆలయంలో మాజీ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి కుటుంబ సమేతంగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయంలో నిర్వహించిన అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నప్రసాదాన్ని పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కళ్లెం నవజీవన్ రెడ్డి తల్లి కళావతి, సతీమణి నవీన, తనయులు వార్షిక్ రెడ్డి, శుశాంత్ రెడ్డి, బీజేపీ నాయకులు, ఆలయ నిర్వాహకులు, భక్తులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# మేనిఫెస్టో హామీలు అమలు చేయాలి

## 30వ రోజుకు చేరిన ఉద్యమకారుల రిలే నిరాహార దీక్షలు



**అల్వాల్, అక్టోబరు 16 (జనంసాక్షి):** తెలంగాణ ఉద్యమకారులకు మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను ప్రభుత్వం తక్షణమే అమలు చేసి, వారి సమస్యలను పరిష్కరించాలని అల్వాల్ జేఏసీ నాయకులు పటోళ్ల సురేందర్‌రెడ్డి, పుట్నాల కృష్ణ డిమాండ్ చేశారు. ఈ మేరకు అల్వాల్‌లో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు శుక్రవారం 30వ రోజుకు చేరుకున్నాయి.తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అల్వాల్ జేఏసీ ఆధ్వర్యంలో ఉద్యమకారులు 1,136 దీక్షలు నిర్వహించారని నాయకులు గుర్తుచేశారు. .30వ రోజు దీక్షల్లో జి. సురేష్‌కుమార్, కుశలయ్య పాల్గొన్నారు. కుసుకుంట్ల మల్లారెడ్డి దీక్షలను ప్రారంభించారు. పటోళ్ల సురేందర్‌రెడ్డి, పుట్నాల కృష్ణ, దయాకర్, అనంతుల సంతోష్, ముత్యాలు, డోలి సుధీర్, సంగమేశ్వర్, కృష్ణారెడ్డి, అరుణ్, నగేష్ తదితరులు సంఘీభావం తెలిపారు.

# బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న మమతా రాజశేఖర్‌రెడ్డి



**అల్వాల్, అక్టోబరు 16 (జనంసాక్షి):** కొత్తచెరువు బేబీ పాండ్ వద్ద మాజీ కార్పొరేటర్ సబితా అనిల్ కిషోర్ ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ వేడుకలు సందడిగా సాగాయి. ఎమ్మెల్యే సతీమణి మమతా రాజశేఖర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరుకాగా, బీఆర్ఎస్ మహిళలు, ఆడపడుచులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆటపాటలతో పండుగ సంబరాలు చేసుకున్నారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు సబితా అనిల్ కిషోర్, సునీత, రామ్ యాదవ్, శిరీష జితేందర్‌రెడ్డి, నాయకురాళ్లు వీణ, రేణుక, మాధవి, డోలి రమేష్, అనిల్ కిషోర్ గౌడ్, శ్రీధర్ గౌడ్, చరణ్ గిరి తదితరులు పాల్గొన్నారు.

# కమ్మెటలో రూ.6 లక్షలతో ఐమాస్ట్ లైట్లను ప్రారంభించిన ఎమ్మెల్యే కాలే యాదయ్య



**చేవెళ్ల, అక్టోబర్ 16 (జనంసాక్షి)** చేవెళ్ల మండలం కమ్మెట గ్రామంలో రూ. 6 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన ఐమాస్ట్ లైట్లను చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య, ముంద్రిక పద్మమ్మ, కృష్ణ గౌడ్‌తో కలిసి ప్రారంభించారు. గ్రామంలో రాత్రివేళల్లో మెరుగైన వెలుతురు అందించడంతో పాటు ప్రజలకు ఇబ్బందులు తగ్గించేందుకు ఈ లైట్లు ఉపయోగపడనున్నాయి. ఈ కార్యక్రమంలో చేవెళ్ల మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమత వెంకట్‌రెడ్డి, ఉపసర్పంచ్ విష్ణువర్ధన్ గౌడ్, వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారి మండపాలను దర్శించుకున్న కళ్లెం నవజీవన్ రెడ్డి



**హయత్ నగర్, అక్టోబర్ 16 (జనం సాక్షి)**దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా హైకోర్టు కాలనీ డివిజన్ పరిధి లోని హైకోర్టు కాలనీ, భూలక్ష్మి నగర్‌లో ఏర్పాటు చేసిన అమ్మవారి మండపాలను హయత్‌నగర్ మాజీ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి సందర్శించి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో బీజేపీ హయత్‌నగర్, హైకోర్టు కాలనీ డివిజన్ల అధ్యక్షులు గంగాని శ్రీనివాస్, మర్రి మధుసూధన్ రెడ్డి, నవజీవన్ రెడ్డి తనయుడు కళ్లెం వార్షిక్ రెడ్డి, సీనియర్ నాయకులు గోవింద చారి, శ్రీధర్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యుడు ఇట్టబోయిన నర్సింహా, నాయకులు లక్ష్మణ్, వెంకట్ రెడ్డి, అరుణ్, బీజేవైఎం నాయకులు రీతిక్, ప్రణవ్, రోహన్, స్థానిక నాయకులు, బీజేపీ కార్యకర్తలు, ఉత్సవ నిర్వాహకులు, భక్తులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీఠ

## చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య



మొయినాబాద్ జనం సాక్షి అక్టోబర్ 16::తెలంగాణ రాష్ట్రంలో గ్రామాల అభివృద్ధి కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి పెద్దపీఠ వేస్తున్నారని చేవెళ్ల ఎమ్మెల్యేకాలె యాదయ్య అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని ఎత్ మార్బల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎత్ మార్బల్లి గ్రామంలో సర్పంచ్ చింతకింది ప్రవీణ్ రెడ్డి ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే కాలె యాదయ్య మాట్లాడుతూ ప్రతి గ్రామానికి గ్రామ పంచాయతీ కార్యాలయం ఎంతో అవసరమని పేర్కొన్నారు. అందులో భాగంగా గతంలో అనుబంధ గ్రామాలు గ్రామ పంచాయతీలుగా ఏర్పడడంతో వాటికి నూతన గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణం చేపట్టడం జరిగిందని తెలిపారు. ఎంజీ, ఎన్ఆర్ఈజీఎస్ 20 లక్షలతో గ్రామ పంచాయతీ భవన నిర్మాణం పూర్తి చేయడం జరిగిందన్నారు. గ్రామంలో 20 లక్షలతో సీసీ రోడ్లు, 15 లక్షలతో అండర్ డ్రైనేజీ మురుగు కాలువలు నిర్మించడం జరిగిందన్నారు. రాత్రివేళ ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పది లక్షలతో హైమాస్ట్ లైట్లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వం ద్వారా ముఖ్యమంత్రి ఇందిరమ్మ ఇండ్లు అర్హులైన వారందరికి ఇవ్వడం జరిగిందని సొంతింటి కల నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారానే సోధ్యమైందని పేర్కొన్నారు. ప్రభుత్వం ద్వారా అభివృద్ధి సంక్షేమ పథకాలతో పాటు సన్నబియ్యం ఇవ్వడం జరుగుతుందని మహిళలకు ఉచిత బస్సు, జీరో బిల్లు ఉచిత విద్యుత్ ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల సర్పంచ్ సంఘం అధ్యక్షుడు ప్రవీణ్ రెడ్డి, సర్పంచ్ సంఘం మండల ప్రధాన కార్యదర్శి మాడి రాజేందర్రెడ్డి, మండల అభివృద్ధి అధికారి హిమబిందు, పంచాయతీ కార్యదర్శి హర్షిత పంచాయతీరాజ్ డిప్యూటీ డిఈ విజయ్కుమార్, ఏఈ భూపాల్, సర్పంచ్లు శ్రీదివ్యమురళీధర్రెడ్డి, రజితరవీందర్, ఉపసర్పంచ్ మహేష్, నాయకులు హనుమంతుయాదవ్, రామకృష్ణాగౌడ్, అంజయ్యగౌడ్, ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఎల్ నినో పై అధికారుల ముందస్తు చర్యలు చేపట్టాలి

## స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్



రంగారెడ్డి జిల్లా ప్రతినిధి(జనం సాక్షి):ఎల్ నినో పై అధికారులు అప్రమత్తంగా ఉండాలని స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ఎల్ నినో ప్రభావం, వర్షాభావ పరిస్థితులు, వ్యవసాయం, ఉద్యానవన శాఖ, తాగునీటి సరఫరా, విద్యుత్, నీటిపారుదల తదితర అంశాలపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వికాస్ రాజ్ మాట్లాడుతూ... వ్యవసాయ రంగంపై ఎల్ నినో ప్రభావాన్ని ముందుగానే అంచనా వేయాలన్నారు. వర్షపాతం, నీటి లభ్యత తక్కువగా ఉన్న ప్రాంతాలలో ప్రత్యామ్నాయ పంటలను ప్రోత్సహించాలన్నారు. వేసవిలో పశువులకు తాగునీరు, పశుగ్రాసం కొరత ఏర్పడకుండా ముందస్తు ఏర్పాట్లు చేయాలన్నారు. నీటి సంరక్షణ చర్యలను విస్తృతంగా చేపట్టాలన్నారు. విద్యుత్ను పొదుపుగా వినియోగించేలా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. నీటి సరఫరా వ్యవస్థలు సజావుగా పనిచేసేలా సంబంధిత శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ సమావేశంలో మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ పైసల్ అహ్మద్, వికారాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ సచిన్ బస్వరాజ్ గుట్టూర్, మేడ్చల్ జిల్లా రెవెన్యూ అధికారి మాలతి, ఉమ్మడి రంగారెడ్డి జిల్లాకు చెందిన పలు శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కరెంటు కోతలతో రైతుల గోస.పంటలకు నష్టం జరిగితే పరిహారం చెల్లించాలి



## రైతులకు నాణ్యమైన విద్యుత్ అందించడంలో ప్రభుత్వం విఫలం

## విద్యుత్ అధికారుల తీరుపై బీఆర్ఎస్ నాయకుల ఆగ్రహం

ధారూర్,అక్టోబర్ 16 (జనంసాక్షి)గ్రామాల్లో తరచూ విద్యుత్ కోతలతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బీఆర్ఎస్ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయానికి సక్రమంగా విద్యుత్ సరఫరా చేయడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని, ఫలితంగా పంటలకు సకాలంలో నీరందక రైతులు నష్టపోతున్నారని విమర్శించారు.రైతులకు నాణ్యమైన విద్యుత్ అందించడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు.ధారూర్లో నిర్వహించిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ,ఒకవైపు వ్యవసాయ పెట్టుబడుల భారం,మరోవైపు విద్యుత్ కోతలతో రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని పేర్కొన్నారు. రైతులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం విస్మరిస్తోందని, రైతు భరోసా, రైతు బీమా వంటి పథకాల అమలు విషయంలోనూ రైతులకు అన్యాయం జరుగుతోందని ఆరోపించారు. వ్యవసాయానికి నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయాలని, విద్యుత్ కోతల కారణంగా పంటలకు నష్టం జరిగితే ప్రభుత్వం ఎకరాకు తగిన పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. రైతుల సమస్యలను అధికారులు క్షేత్రస్థాయిలో గుర్తించి, విద్యుత్ సరఫరాపై నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని కోరారు. గ్రామీణ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా సమస్యలను పరిష్కరించడంలో అధికారులు విఫలమవుతున్నారని విమర్శించారు. రైతుల ఇబ్బందులను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని, లేకపోతే వ్యవసాయ రంగం మరింత సంక్షోభంలోకి వెళ్లే ప్రమాదం ఉందని హెచ్చరించారు. రైతుల కష్టాలను గుర్తించి ప్రభుత్వం స్పందించాలని వారు డిమాండ్ చేశారు. ఈ మీడియా సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు వేణుగోపాల్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి,సంతోష్ కుమార్, లక్ష్మయ్య, దేవేందర్, అంజయ్య,చెన్నయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## జీఎంఆర్ ఏరో టెక్నిక్తో కెనడా సంస్థ ఒప్పందం



రాజేంద్రనగర్,అక్టోబర్15(జనంసాక్షి)విమాన నిర్వహణ, మరమ్మతుల సంస్థ జీఎంఆర్ ఏరో టెక్నిక్, కెనడాకు చెందిన కార్పొరేషన్ లాజిక్ ఎయిర్ ఇంక్తో అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. ఈ ఒప్పందం ద్వారా విమానాల మార్పులు, ఇంజినీరింగ్, ధ్రువీకరణ, పాతబడిన పరికరాలు, సాంకేతిక పరిజ్ఞానానికి సంబంధించిన పరిష్కారాలను భారత్తో పాటు అంతర్జాతీయ మార్కెట్లలో అందించనున్నాయి.

## బతుకమ్మ సంబరాలను ఉత్సవంగా జరుపుకోవాలి ఎమ్మెల్యే కాలె యాదయ్య



మొయినాబాద్ (జనంసాక్షి) అక్టోబర్ 16: తెలుగు సంస్కృతి, సంప్రదాయానికి ప్రతీకగా నిలిచిన బతుకమ్మ పండుగనుఅందరూ కలిసి ఘనంగా నిర్వహించుకోవాలని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య పేర్కొన్నారు. శుక్రవారం ఎత్మార్బల్లిలో బతుకమ్మ ఉత్సవాలను మహిళలు పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ బతుకమ్మ ఉత్సవాలను గ్రామ సర్పంచ్ ప్రవీణ్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించగా ఎమ్మెల్యే కాలె యాదయ్య పాల్గొని గౌరమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చింతకింది ప్రవీణ్ రెడ్డి, మండల అభివృద్ధి అధికారి హిమబిందు, పంచాయతీ కార్యదర్శి హర్షిత, ఉపసర్పంచ్ మహేష్, మహిళా సంఘాలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## చేవెళ్లలో శ్రీ లక్ష్మీవెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు



చేవెళ్ల, అక్టోబర్ 16 (జనంసాక్షి) చేవెళ్లలోని శ్రీ లక్ష్మీవెంకటేశ్వర స్వామి వారి దసరా బ్రహ్మోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని ఆలయంలో ఉదయం నుంచి రాత్రి వరకు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. శుక్రవారం రాత్రి 8 గంటలకు స్వామివారు గజవాహన, శేషవాహన సేవలపై భక్తులకు దర్శనమిచ్చారు.మహిళలు కోలాటాలు ఆడుతూ భక్తులను అలరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో నరేందర్, ప్రధాన అర్చకులు రాఘవేంద్రాచార్యులు, వైభవ్, మున్సిపల్ చైర్ పర్సన్ దేవర సమతా వెంకట్ రెడ్డి, భక్తులు, మహిళలు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శబరిమల పాదయాత్ర అయ్యప్ప స్వాములకు సన్మానం



రాజేంద్రనగర్,అక్టోబర్15(జనంసాక్షి)ముత్యం రెడ్డి గురుస్వామి నేతృత్వంలో 170 మంది స్వాములతో కొనసాగుతున్న దివ్యజ్యోతి శబరిమల మహా పాదయాత్ర బృందాన్ని పూర్వ బండ్లగూడ జాగీర్ మాజీ కార్పొరేటర్ పద్మావతి పాపయ్య యాదవ్ కొత్తూరులో కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని, స్వాములకు మెడికల్ కిట్లను అందజేశారు. శబరిమల యాత్ర ఎలాంటి ఆటంకాలు లేకుండా విజయవంతంగా సాగాలని ఆకాంక్షించారు. పాదయాత్రలో స్వాముల ఆరోగ్యం, భద్రతకు ప్రాధాన్యతనిస్తూ మెడికల్ కిట్లను అందించినట్లు తెలిపారు. భక్తిశ్రద్ధలతో సాగుతున్న ఈ యాత్ర విజయవంతం కావాలని ఆకాంక్షించారు.

# బోడుప్పల్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా హరినాథ్ రెడ్డి

- ప్రధాన కార్యదర్శిగా నియమితులైన పి. హరినాథ్ రెడ్డికి పలువురి అభినందనలు
- పార్టీ అభివృద్ధికి, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

**బోడుప్పల్-జనంసాక్షి :** బోడుప్పల్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా నియమితులైన పి. హరినాథ్ రెడ్డి పలువురు నాయకులు, పార్టీ శ్రేణులు అభినందనలు తెలిపారు. తనపై నమ్మకంతో ప్రధాన కార్యదర్శి బాధ్యతలు అప్పగించిన మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ ,మాజీ మేయర్ అజయ్ యాదవ్‌లకు హరినాథ్ రెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని, కాంగ్రెస్ పార్టీ ఆశయాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తానని తెలిపారు. స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను



నాయకుల దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ ప్రజలకు అందుబాటులో ఉంటానని వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి, ప్రజా సంక్షేమానికి అంకితభావంతో పనిచేస్తూ తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తానని హరినాథ్ రెడ్డి స్పష్టం చేశారు.

# మధురానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఆపరేషన్ కవచ్

- వెంగళరావు కమాన్ వద్ద వాహనాల తనిఖీలు.. 36 ద్విచక్ర, త్రిచక్ర వాహనాలు స్వాధీనం

**అమీర్పేట్ /మధురానగర్:** మధురానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని వెంగళరావు కమాన్ వద్ద శుక్రవారం తెల్లవారుజామున 1 నుంచి 3 గంటల వరకు పోలీసులు ఆపరేషన్ కవచ్ నిర్వహించారు. ఈ తనిఖీల్లో మధురానగర్ పోలీసులతో పాటు ఏఆర్, టీఎస్ఎస్పీ, బంజారాహిల్స్ ట్రాఫిక్ పోలీసులకు చెందిన మొత్తం 32 మంది సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా మొత్తం 309 వాహనాలను తనిఖీ చేశారు. వీటిలో 209 ద్విచక్ర వాహనాలు, 50 త్రిచక్ర వాహనాలు, 30 నాలుగు చక్రాల వాహనాలు ఉన్నట్లు పోలీసుల వివరాలు వెల్లడించాయి. నిబంధనల ఉల్లంఘనలకు సంబంధించి 35 ద్విచక్ర వాహనాలు, ఒక త్రిచక్ర వాహనాన్ని స్వాధీనం



చేసుకున్నారు. డీడీ కేసులకు సంబంధించిన ఐదు ద్విచక్ర వాహనాలను బంజారాహిల్స్ ట్రాఫిక్ పోలీసులకు అప్పగించారు. తనిఖీ కేంద్రాన్ని జూబ్లీహిల్స్ జోన్ డీసీపీ, ఉమెన్ సేఫ్టీ వింగ్ డీసీపీ లావణ్య ఐపీఎస్, అదనపు డీసీపీ, బంజారాహిల్స్ ఏసీపీ, జూబ్లీహిల్స్ టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్, సిబ్బంది, నార్కోటిక్స్ ఇన్‌స్పెక్టర్, సిబ్బంది, ఎస్‌బీ ఇన్‌స్పెక్టర్ సందర్శించి తనిఖీలను పరిశీలించారు.

# అనుమానాస్పద స్థితిలో గుర్తుతెలియని వ్యక్తి మృతి!

**జవహర్‌నగర్, అక్టోబర్ 16 (జనంసాక్షి):** పోలీస్‌స్టేషన్ పరిధిలోని సాకేత్ ప్రాంతంలో గుర్తుతెలియని వ్యక్తి అనుమానాస్పద స్థితిలో మృతిచెందడం స్థానికంగా కలకలం రేపింది. అనిష్ కళాశాల ఎదురుగా ఉన్న ఖాళీ స్థలంలో సుమారు 50 ఏళ్ల వయస్సున్న వ్యక్తి మృతదేహాన్ని పోలీసులు గుర్తించారు. జవహర్ నగర్ ఎస్‌హెచ్ఓ సైదులు స్థానికుల వివరాల ప్రకారం.. సాకేత్‌కు చెందిన సిరిసిల్ల రమేష్ గత 12 ఏళ్లుగా అనిష్ కళాశాల సమీపంలో సైకిల్ పంక్చర్ షాపు నిర్వహిస్తున్నాడు. గత మూడు నెలలుగా బూడిద రంగు టీషర్ట, నీలం రంగు ప్యాంటు ధరించిన సుమారు 50 ఏళ్ల వ్యక్తి షాపు పరిసరాల్లో తిరుగుతూ కనిపించేవాడని రమేష్ తెలిపాడు. అక్టోబర్ 16న ఉదయం 9.45 గంటల సమయంలో తన షాపు వెనుక ఉన్న ఖాళీ స్థలంలో సదరు వ్యక్తి కదలికలు లేకుండా పడి ఉండటాన్ని గమనించిన రమేష్ పోలీసులకు సమాచారం అందించాడు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు 108 అంబులెన్స్‌ను రప్పించగా, అప్పటికే ఆ వ్యక్తి మృతిచెందినట్లు సిబ్బంది నిర్ధారించారు. మృతికి గల కారణాలు ఇంకా తెలియరాలేదు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించిన పోలీసులు కేసు నమోదు చేసి, మృతుడి వివరాలు తెలుసుకునేందుకు దర్యాప్తు చేపట్టారు.

# బిఆర్ఎస్ పార్టీ నాయకులు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు నమోదుపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి



**బొంరాస్ పేట, అక్టోబర్ 16 ( జనం సాక్షి):** మండల కేంద్రంలో శుక్రవారం మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి హైదరాబాద్, మహబూబ్నగర్,రంగారెడ్డి గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు నమోదు ప్రక్రియపై బిఆర్ఎస్ పార్టీ నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవంబర్ 2023 నాటికి డిగ్రీ పూర్తి చేసిన వారికి ఓటు హక్కు నమోదు చేసుకునే అవకాశం ఎన్నికల సంఘం కల్పించిందని, గ్రామాలలో ప్రతి ఒక్క గ్రాడ్యుయేట్ ఓటు నమోదు చేసుకునేలా అవగాహన కల్పించి, ఓటరు నమోదుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. రానున్న ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గెలుపుకు ఓటరు నమోదు పునాది లాంటిదని, రెండు ,మూడు రోజుల్లో ప్రక్రియ పూర్తి చేసి జాబితాను అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కోట్ల యాదగిరి, నాయకులు మహేందర్ రెడ్డి,నారాయణరెడ్డి, మహేందర్, శ్రావణ్ గౌడ్,అనంత్ గౌడ్, రవి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# బొంపల్లి బిడ్డకు పోలీస్ శిక్షణలో గుర్తింపు!

### ఏపీ ఎక్సైజ్ ఎస్ఐలకు శిక్షణ.. అవుట్‌డోర్ బెస్ట్ ట్రైనర్‌గా పురస్కారం



దోమ అక్టోబర్ 16 జనం సాక్షి : దోమ మండలం బొంపల్లి గ్రామానికి చెందిన అప్పగాళ్ల శ్రీనివాస్ పోలీస్ శిక్షణ రంగంలో ప్రతిభ చాటుతూ గ్రామానికి గర్వకారణంగా నిలుస్తున్నారు. హైదరాబాద్‌లోని తెలంగాణ పోలీస్ అకాడమీలో ఏఆర్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న ఆయన.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన ఎక్సైజ్ ఎస్ఐలకు శిక్షణ అందించారు. ఆరు నెలల శిక్షణలో ఉత్తమ ప్రతిభ కనబరిచి, అవుట్‌డోర్ బెస్ట్ ట్రైనర్‌గా గుర్తింపు పొందారు. ఏపీ ప్రిన్సిపల్ సెక్రటరీ (రెవెన్యూ) ముకేశ్ కుమార్ మీనా ఐఏఎస్ చేతుల మీదుగా శుక్రవారం పురస్కారం అందుకున్నారు. 2018, 2020, 2024 బ్యాచ్‌లకు చెందిన కానిస్టేబుళ్ల నుంచి డీఎస్పీల వరకు ఫిజికల్ ట్రైనింగ్, ఆయుధ వినియోగం, ఫైరింగ్, అవుట్‌డోర్ శిక్షణలో ఆయన సేవలందించారు. ఇప్పటివరకు ఐదుసార్లు నగదు పురస్కారాలు అందుకోగా, శుక్రవారం అవుట్ డోర్ బెస్ట్ ట్రైనర్ గా పురస్కారం అందుకున్నారు. బొంపల్లి గ్రామం నుంచి రాష్ట్ర, జాతీయ స్థాయి శిక్షణ రంగంలో ప్రతిభ చాటుతూ ప్రశంసలు అందుకుంటున్న శ్రీనివాస్‌ను చూసి గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# బుద్వేల్‌లో ఘనంగా కుంకుమార్చన, మహా చండీహోమం

**రాజేంద్రనగర్,అక్టోబర్16(జనంసాక్షి) :** బుద్వేల్ రైల్వే స్టేషన్ కమ్యూనిటీ హాల్‌లో నిర్వహిస్తున్న శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఐదో రోజు శ్రీ సరస్వతి దేవి అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. అమ్మవారి మండపం వద్ద కుంకుమార్చన ఘనంగా నిర్వహించారు. అమ్మవారికి వేదపండితుల ఆధ్వర్యంలో మహా చండీహోమం నిర్వహించగా, పలువురు దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. పూల అనసూయ-సత్తయ్య ముదిరాజ్ జ్ఞాపకార్థం, పూల లావణ్య-వెంకటేష్ దంపతుల ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో బస్తీ పెద్దలు, మహిళలు, యువకులు, మాధవ రెడ్డి, సుధాకర్ గౌడ్ పాల్గొన్నారు.

# బీసీ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శిగా చేవెళ్ల వి.కృష్ణయ్య



**చేవెళ్ల, అక్టోబర్ 16 (జనంసాక్షి) :** బీసీ ఉద్యోగుల సంక్షేమం, వారి సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య తెలిపారు. హైదరాబాద్‌లోని తన నివాసంలో శుక్రవారం చేవెళ్ల మున్సిపల్ కార్యాలయంలో అకౌంటెంట్‌గా పనిచేస్తున్న వి. కృష్ణయ్యను తెలంగాణ రాష్ట్ర బీసీ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శిగా నియమిస్తూ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆర్. కృష్ణయ్య మాట్లాడుతూ.. రాష్ట్ర కార్యదర్శిగా వి. కృష్ణయ్య నియామకం తక్షణమే అమల్లోకి వస్తుందని తెలిపారు. బీసీ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి అందరినీ కలుపుకొని ముందుకు సాగాలని సూచించారు. బీసీల హక్కుల సాధన కోసం నిరంతరం పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ ర్యాగ అరుణ్ కుమార్, బీసీ సంఘం ఉద్యోగులు, నాయకులు పాల్గొన్నారు.

# బోడుప్పల్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కోశాధికారిగా ప్రొదుటూరి వెంకటేష్ గుప్తా

### కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తా.. పార్టీ శ్రేణులకు శుభాకాంక్షలు

బోడుప్పల్-జనంసాక్షి : బోడుప్పల్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కోశాధికారిగా నియమితులైన ప్రొద్దుటూరి వెంకటేష్ గుప్తాకు పార్టీ నాయకులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలియజేశారు. పార్టీ అభివృద్ధి, బలోపేతం కోసం క్షేత్రస్థాయిలో పనిచేస్తూ, కాంగ్రెస్ పార్టీ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆకాంక్షిస్తున్నారు. పార్టీ తనపై నమ్మకంతో బాధ్యతలు ఇచ్చిన మేడ్చల్ మల్కాజ్గిరి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ కు



బోడుప్పల్ మాజీ మేయర్ తోటకూర యాదవ్ లకు కృతజ్ఞతలు తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తానని తెలిపారు.

# జవహర్‌నగర్, నాగారం మౌలిక సమస్యలు పరిష్కరించాలి

### ఎంఎంసీ కమిషనర్‌ను కలిసిన ఎమ్మెల్యే మల్లారెడ్డి, మాజీ మేయర్ కావ్య, బీఆర్ఎస్ నాయకులు

**జవహర్‌నగర్, అక్టోబర్ 16 (జనంసాక్షి):** మేడ్చల్ నియోజకవర్గ పరిధిలోని జవహర్‌నగర్, నాగారం ప్రాంతాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న మౌలిక సమస్యలను తక్షణమే పరిష్కరించాలని మేడ్చల్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి కోరారు. ఈ మేరకు శుక్రవారం మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ (ఎంఎంసీ) కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. డ్రైనేజీ, సీసీ రోడ్లు, వీధి దీపాలు, పారిశుధ్యం వంటి సమస్యలను వివరించి, యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై కమిషనర్ సానుకూలంగా స్పందిస్తూ, సమస్యలను పరిశీలించి త్వరితగతిన పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.



ఈ కార్యక్రమంలో జవహర్‌నగర్ మాజీ మేయర్ మేకల కావ్య, బీఆర్ఎస్ అధ్యక్షుడు బాషాపోని కొండల్ ముదిరాజ్, మాజీ కార్పొరేటర్లు అల్లూరి సంగీత రాజశేఖర్, పల్లపు రవి, బీఆర్ఎస్ నాయకుడు బండి నవీన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# పారిశ్రామిక వాడలో విద్యుత్ కోతలతో కార్మికుల ఉపాధికి గండి

- సీఐటీయూ మేడ్చల్ జిల్లా కోశాధికారి పి.గణేష్
- రోజుకు నాలుగు గంటల కోతలతో ఉత్పత్తికి ఆటంకం..
- కార్మికులపై ఆర్థిక భారం
- విద్యుత్ కోతలను వెంటనే నిలిపివేయాలి



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 16 (జనంసాక్షి)** నాచారం పరిసర ప్రాంతాల్లో ప్రతిరోజూ సాయంత్రం 6 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు విద్యుత్ కోతలు విధిస్తుండటంతో పారిశ్రామిక వాడలోని కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సీఐటీయూ మేడ్చల్ జిల్లా కోశాధికారి పి.గణేష్ ఆవేదన వ్యక్తం చేశారు. రోజుకు నాలుగు గంటల పాటు విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో పరిశ్రమల్లో ఉత్పత్తి కార్యకలాపాలకు ఆటంకం ఏర్పడటమే కాకుండా, యాజమాన్యాలు, కార్మికులపై ఆర్థిక ప్రభావం పడుతోందని తెలిపారు. విద్యుత్ కోతల ప్రభావం నేరుగా కార్మికుల ఉపాధిపై పడే ప్రమాదం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికే నిరుద్యోగ సమస్యతో యువత ఇబ్బందులు పడుతుండగా, పరిశ్రమల్లో ఉత్పత్తి తగ్గడం వల్ల కార్మికుల పని గంటలు, ఉపాధి అవకాశాలు దెబ్బతినే పరిస్థితులు ఏర్పడవచ్చని పేర్కొన్నారు. పరిశ్రమలపై పడే అదనపు ఆర్థిక భారం చివరకు కార్మికుల జీవనోపాధిపై ప్రభావం చూపే అవకాశం ఉందన్నారు. కార్మికులు తమ కుటుంబాలను పోషించుకోవడానికి ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్న తరుణంలో విద్యుత్ కోతలు మరింత భారంగా మారుతున్నాయని తెలిపారు. మరోవైపు, సాయంత్రం వేళల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో పారిశ్రామిక వాడ పరిసర కాలనీల ప్రజలు, విద్యార్థులు కూడా తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని గణేష్ పేర్కొన్నారు. కార్మికుల ఉపాధి, పరిశ్రమల ఉత్పత్తి, ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని విద్యుత్ అధికారులు తక్షణమే స్పందించాలని ఆయన డిమాండ్ చేశారు. నాచారం పరిసర ప్రాంతాల్లో విధిస్తున్న విద్యుత్ కోతలను వెంటనే నిలిపివేసి నిరంతర విద్యుత్ సరఫరా అందించాలని కోరారు. కార్మికుల జీవనోపాధికి ఇబ్బందులు కలగకుండా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని పి. గణేష్ విజ్ఞప్తి చేశారు.

# సిఎంసి ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు

**అన్ని సర్కిళ్ల నుంచి 15 వందలమంది స్వయం సహాయక సంఘాల మహిళల ప్రాతినిధ్యం**



**శేరిలింగంపల్లి, అక్టోబర్ 16 (జనంసాక్షి) :** సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ వేడుకలను శుక్రవారం అత్యంత వైభవంగా, ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించారు. ఈ వేడుకల్లో సిఎంసి పరిధిలోని అన్ని సర్కిళ్లకు చెందిన స్వయం సహాయక సంఘాలకు సంబంధించి దాదాపు రెండు వేల మంది హాజరు కావడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని సిఎంసి పట్టణ సమాజ అభివృద్ధి విభాగం ఆధ్వర్యంలో నిర్వహించడం విశేషం. ఈ వేడుకలకు సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ డాక్టర్ జి. సృజన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అదనపు కమిషనర్లు, చీఫ్ సిటీ ప్లానర్, చీఫ్ ఇంజనీర్, జోనల్ కమిషనర్లు, ప్రజా సంబంధాల అధికారి, డిప్యూటీ కమిషనర్లు, ప్రాజెక్ట్ డైరెక్టర్లు, కమ్యూనిటీ ఆర్గనైజర్లు రిసోర్స్ పర్సన్లు ఇతర సిఎంసి విభాగాల అధికారులు, సిబ్బంది హాజరైనట్లు ఉన్నతాధికారులు వివరించారు. సిఎంసి పరిధిలోని వివిధ సర్కిళ్లకు చెందిన మహిళలు ఒకే వేదికపై కలుసుకుని, పరస్పర ఐక్యతను పెంపొందించుకోవడానికి, సామాజిక బంధాలను బలోపేతం చేసుకోవడానికి ఈ వేడుకలు మంచి అవకాశాన్ని కల్పించాయి. స్వయం సహాయక సంఘాల ద్వారా మహిళల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడం, తెలంగాణ సంప్రదాయ పండుగలను పరిరక్షించడం పట్ల సిఎంసి కి ఉన్న నిబద్ధతను ఈ కార్యక్రమం ప్రతిబింబించింది. స్వయం సహాయక సంఘాల మహిళలు, సిఎంసి అధికారులు, సిబ్బంది ఉత్సాహభరితమైన భాగస్వామ్యంతో బతుకమ్మ వేడుకలు పండుగ వాతావరణంలో ఘనంగా ముగిశాయి. ఈ కార్యక్రమం తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల పట్ల ప్రజలకున్న గౌరవాన్ని, ఐక్యతా స్ఫూర్తిని చాటిచెప్పింది.

# పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో మద్దతివ్వండి

- సీపీఐ(ఎం) నేతలను కోరిన కాంగ్రెస్ నేతలు..
- పార్టీలో, వామపక్షాలతో చర్చించిన తర్వాతే నిర్ణయం : జాన్‌వెస్లీ



**ముషీరాబాద్ అక్టోబర్ 16 (జనం సాక్షి):** హైదరాబాద్ – రంగారెడ్డి – మహబూబ్‌నగర్, ఖమ్మం – నల్లగొండ – వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులకు సీపీఐ(ఎం) మద్దతివ్వాలని టీపీసీసీ అధ్యక్షులు బి.మహేశ్‌కుమార్‌గౌడ్, మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర ప్రభుత్వ గౌరవ సలహాదారులు, ఎంపీ వేం నరేందర్‌రెడ్డి కోరారు. ఈ మేరకు వారు శుక్రవారం సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యాలయమైన ఎంబీ భవన్‌లో సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు టి.జ్యోతి, టి.సాగర్, పోతినేని సుదర్శన్‌రావు, బండారు రవికుమార్‌లతో సమావేశమయ్యారు. అనంతరం మహేశ్‌కుమార్ గౌడ్ మీడియాతో మాట్లాడారు. రాబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో మద్దతు కోరడానికి సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యాలయానికి వచ్చామని చెప్పారు. దేశంలో నేడు నెలకొన్న రాజకీయ పరిస్థితుల్లో ఇండియా కూటమి ఆధ్వర్యంలో సర్‌పై కాంగ్రెస్, సీపీఐ(ఎం), సీపీఐ, తదితర పార్టీలు పెద్ద ఎత్తున ఉద్యమాన్ని నడుపుతున్న విషయాన్ని గుర్తుచేశారు. రాష్ట్రంలో సీపీఐ(ఎం), సీపీఐ తమతో కలిసి రావాలని, ఎమ్మెల్సీ ఎన్నికల్లో మద్దతు తెలపాలని కోరామని చెప్పారు. జాన్‌వెస్లీ మాట్లాడుతూ...పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో మద్దతు ఇవ్వాలని కాంగ్రెస్ నేతలు తమను సంప్రదించారన్నారు. గతంలో హైదరాబాద్-రంగారెడ్డి- మహబూబ్‌నగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానంలో తాము బలపర్చిన ప్రొఫెసర్ కె.నాగేశ్వర్ రెండు సార్లు గెలిచారని గుర్తుచేశారు. ఖమ్మం-నల్లగొండ-వరంగల్ పట్టభద్రుల స్థానంలోనూ తాము బలపర్చిన అభ్యర్థులు ఘననీయంగా ఓట్లు సాధించారని తెలిపారు. ఈ నేపథ్యంలో తాము కూడా ఆ స్థానాల్లో పోటీ చేసే అంశాన్ని పరిశీలిస్తున్నామనీ, వామపక్ష పార్టీలతో చర్చలు జరుగుతున్నాయని కాంగ్రెస్ నేతలకు చెప్పామన్నారు. తమ పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సమావేశంలో, ఆ తర్వాత ఇతర వామపక్ష పార్టీలతో చర్చించిన తర్వాత తుది నిర్ణయాన్ని ప్రకటిస్తామని జాన్ వెస్లీ తెలిపారు.

# ఇద్దరు పిల్లలకు నరాల సమస్య - ఏడేళ్ల క్రితం భర్త మృతి.

**ఆర్థిక సహాయం కోసం ఎదురుచూస్తున్న నిరుపేద తల్లి.**



తాండూరు అక్టోబర్ 16(జనంసాక్షి)తాండూరు మండలం ఆ తల్లికి కష్టాలే కాపురం అయ్యాయి. ఏడేళ్ల క్రితం భర్తను కోల్పోయి తల్లి దగ్గర తలదాచుకుంటున్న ఆమెకు ఇప్పుడు ఇద్దరు పిల్లల అనారోగ్యం గుండెకోతగా మారింది. తాండూరు మండలం ఓగీపూర్ గ్రామానికి చెందిన భారతి కుర్వ కుటుంబం దయనీయ స్థితిలో ఉంది. ఆమె భర్త ఏడేళ్ల క్రితం మృతి చెందారు. అప్పటి నుండి తల్లి దగ్గరే నివాసం ఉంటూ పిల్లలను పోషిస్తోంది.ఆమె పెద్ద కుమారుడు మల్లేశం (11 సం.) పుట్టుకతోనే నరాల సమస్యతో బాధపడుతున్నాడు. నడవలేకపోతున్నాడు. చిన్న కుమార్తె అర్చన (15 సం.) కూడా అదే నరాల సమస్యతో నడవలేక ఇంటికే పరిమితమైంది.ఇద్దరు పిల్లల వైద్యం కోసం తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నామని, కూలి పనులు చేసుకుంటూ బతుకుతున్న తమకు వైద్యం చేయించే స్తోమత లేదని భారతి కన్నీరుమున్నీరవుతోంది.ఈ సందర్భంగా భారతి మాట్లాడుతూ నా భర్త చనిపోయి ఏడేళ్లు అయ్యింది. ఇద్దరు పిల్లలు నడవలేక ఇంట్లోనే ఉంటున్నారు. వారికి వైద్యం చేయించే డబ్బు లేదు. దాతలు, ప్రజాప్రతినిధులు నా పిల్లలను ఆదుకోవాలని వేడుకుంటోంది.దాతలు, ప్రజాప్రతినిధులు సహాయం చేయాలనుకుంటే సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్: 9133108840 సంప్రదించాలని కోరారు.



## భూముల రీ సర్వేకు గ్రామస్తులు సహకరించాలి

**డిప్యూటీ తహసిల్దార్ చాంద్ పాషా**

బొంరాస్ పేట, అక్టోబర్ 16 (జనం సాక్షి): మండల పరిధిలోని నాగిరెడ్డిపల్లి గ్రామంలో శుక్రవారం భూముల రిసర్వే చేపట్టేదుకు అవగాహన కోసం డిప్యూటీ తహసిల్దార్ చాంద్ పాషా నేతృత్వంలోని రెవిన్యూ సిబ్బంది రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ భూములు, గ్రామకంఠం,రైతు పట్టా, భూములను రీ సర్వే చేసి హద్దులు గుర్తించేందుకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయడం జరిగిందని, రిసర్వేకు రైతులు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి బసంత్ రెడ్డి, ఉప సర్పంచ్ బాల్ రాజ్, రెవిన్యూ సిబ్బంది వెంకట్ రాములు, స్థానిక నాయకులు రైతులు పాల్గొన్నారు.

## దుర్గామాత సన్నిధిలో మహిళల బతుకమ్మ ఆటలు

బొంరాస్ పేట, అక్టోబర్ 16 (జనం సాక్షి): మండల పరిధిలోని రేగడి మైలారం గ్రామంలో ఏర్పాటుచేసిన దుర్గామాత అమ్మవారి సన్నిధిలో శుక్రవారం తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతిబింబంగా పిలువబడే బతుకమ్మ పండుగను మహిళలు పెద్ద ఎత్తున హాజరై జరుపుకున్నారు. మహిళలంతా ఒకే చోట చేరి ఆటపాటలతో అందరిని అలరించారు.

# ఎల్‌నినో ముప్పు దృష్ట్యా నీటి సంరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలి - సిఎంసి కమిషనర్



శేరిలింగంపల్లి, అక్టోబర్ 16 (జనంసాక్షి) : రానున్న మరి కొద్ది నెలలు నగరంలో ఎల్‌నినో ప్రభావం తీవ్రంగా ఉండనుందని, దీనిని గమనంలో ఉంచుకొని శేరిలింగంపల్లి ప్రజలు మరియు సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి ప్రజలు పూర్తి అప్రమత్తతతో వ్యవహరించాల్సిన అవసరం ఉందని సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ డాక్టర్ జి. సృజన పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం ఏర్పాటుచేసిన ప్రత్యేక సమావేశంలో ఆమె ప్రసంగిస్తూ రానున్న ఫిబ్రవరి, మార్చి వరకు నగరంలో ఎల్నినో పంజా విస్తరణ ఉందని, తద్వారా తీవ్ర నీటియెద్దడి సమస్య తలెత్తే అవకాశం ఉన్నందున ఇళ్లలో వాడుకున్న నీటిని జాగ్రత్తగా నిల్వచేసి శుద్ధి చేసిన మురుగునీటి పునర్వినియోగాన్ని పెంచాల్సిన అవసరం ఉందని, తద్వారా కొంత అదనపు నీటి వినియోగాన్ని తగ్గించవచ్చని తెలియజేశారు. ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో వర్షపాతం, నీటి లభ్యతపై సంభవించే ప్రభావాలను దృష్టిలో ఉంచుకొని నీటిని పొదుపుగా వినియోగించడం, అందుబాటులో ఉన్న నీటి వనరులను సమర్థవంతంగా నిర్వహించడం ఎంతో అవసరమని సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సూచించడం జరిగింది. నీటి వృథాను తగ్గిస్తూ, శుద్ధి చేసిన మురుగునీటిని తాగునీటికి సంబంధం లేని అవసరాలకు పునర్వినియోగించే విధానాలను ప్రోత్సహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మురుగునీటి శుద్ధి కేంద్రాల నిర్వాహకులు, సంబంధిత అధికారులు శుద్ధి కేంద్రాలను సక్రమంగా నిర్వహిస్తూ, వాటి సామర్థ్యాన్ని పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని తెలియజేశారు. నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా శుద్ధి చేసిన నీటిని పార్కుల నిర్వహణ, మొక్కలకు నీరు పట్టడం, ల్యాండ్‌స్కేపింగ్ తదితర అనువైన అవసరాలకు వినియోగించేలా చర్యలు తీసుకోవాలన్నారు. నిర్మాణ సంస్థలు, బిల్డర్లు, డెవలపర్లు కూడా సాంకేతికంగా అనుకూలంగా ఉండి, శుద్ధి చేసిన నీరు అందుబాటులో ఉన్నచోట నిర్మాణ పనులకు దానిని వినియోగించే అవకాశాలను పరిశీలించాలని కోరారు. తాజా నీటిపై ఆధారపడటాన్ని తగ్గించడంద్వారా నీటి వనరులపై ఒత్తిడిని తగ్గించవచ్చని, ఏవైనా తప్పనిసరి ఆంక్షలు ఉంటే అవి అమల్లో ఉన్న తరుణంలో సదరు నిబంధనలన్నీ సంబంధిత సమర్థ అధికారి జారీచేసే ఆదేశాలకు అనుగుణంగానే అమలు చేయబడతాయని స్పష్టం చేశారు. అపార్ట్‌మెంట్లు, వాణిజ్య సముదాయాలు, ఇతర సంస్థల నిర్వాహకులు నీటి పొదుపునకు అనుకూలమైన ల్యాండ్‌స్కేపింగ్ పద్ధతులను పాటించాలని సిఎంసి అధికారులు సూచించారు. స్థానిక వాతావరణానికి అనువైన మొక్కలను పెంచడం, నీటిని సమర్థవంతంగా వినియోగించే నీటిపారుదల వ్యవస్థలను ఏర్పాటు చేయడం, వర్షపు నీటి సంరక్షణ నిర్మాణాలను సక్రమంగా నిర్వహించడం వంటి చర్యలు చేపట్టాలని కోరారు. ప్రజలు రోజువారీ అవసరాల్లో నీటిని పొదుపుగా వినియోగించాలని, నీటి లీకేజీలను వెంటనే సరిచేయాలని, అవసరానికి మించి నీటిని వినియోగించకుండా వృథాను నివారించాలని ఈ సందర్భంగా అధికారులు విజ్ఞప్తి చేశారు. గృహాలు, వాణిజ్య సంస్థలు, నిర్మాణ రంగం, ప్రభుత్వ విభాగాలు సమన్వయంతో వ్యవహరించడం ద్వారా నీటి సంరక్షణలో మెరుగైన ఫలితాలు సాధించవచ్చని పేర్కొన్నారు.

## మాదాపూర్ సర్కిల్ అధికారుల అండదండలతో

# అక్రమ నిర్మాణాలు?

- సుభాష్ చంద్రబోస్ నగర్ పరిధిలో ఓ భారీ భవనానికి టౌన్ ప్లానింగ్ కీలక అధికారిని అండదండలు!?
- సర్వే నెంబర్ 80లో పెట్రేగిపోతున్న అక్రమార్కులు



**శేరిలింగంపల్లి, అక్టోబర్ 16 (జనంసాక్షి) :** మాదాపూర్ సర్కిల్ హఫీజ్ పేట్ పరిధిలో అక్రమార్కుల నయా దందా కొత్త పుంతలు తొక్కుతోంది. ఇక్కడ ఏకంగా సర్కిల్ అధికారులే అన్ని తామై చక్రం తిప్పుతూ భారీ అక్రమ నిర్మాణాలను పెంచి పోషిస్తున్నారనే వాదనలు బలంగా వినిపిస్తున్నాయి. హఫీజ్పేట్ డివిజన్ పరిధిలోని సింహభాగం మొదటి నుండి వివాదాస్పదమేనన్న సంగతి అందరికీ తెలిసిందే. ఈ తరుణంలో సదరు ప్రాంతంపై జిహెచ్ఎంసి అధికారులు ప్రత్యేక నిఘాను ఏర్పాటుచేసి అక్రమాలను, అక్రమ నిర్మాణాలను అడ్డుకోవాల్సిన అవసరంపై స్థానికులు గొంతెత్తుతున్నారు.

**సుభాష్చంద్రబోస్నగర్లో టౌన్ ప్లానింగ్ కీలక అధికారిని కీరోల్?**

మాదాపూర్ సర్కిల్ హఫీజ్పేట్ పరిధి సుభాష్ చంద్రబోస్ నగర్ లో ఈ మధ్యకాలంలో ఓ భారీ భవనం యదేచ్ఛగా కొనసాగుతోంది. విచిత్రం ఏమిటంటే రాత్రి పగలు తేడా లేకుండా సదరు భవనం నిర్మాణానికి నోచుకుంటున్నా... పట్టణ ప్రణాళికా విభాగం అధికారులు మచ్చుకు ఒక్కసారైనా అటువైపు తొంగి చూడకపోవడం తీవ్ర విమర్శలకు తావిస్తోంది. అయితే సర్కిల్ పట్టణ ప్రణాళిక విభాగం కీలక అధికారిని సదరు భవనానికి అండదండలు అందించడంతోపాటు అన్నీ తానై ఎనిమిది శ్లాబులా భవన నిర్మాణానికి సర్వశక్తులు ఒడ్డుతోందన్న ఆరోపణలకు బలం చేకూరేలా ఒక్కరంటే ఒక్కరు సదరు భవనం గురించి పట్టించుకోకపోగా కనీస పర్యవేక్షణ చేయకపోవడం గమనాభం. భవన నిర్మాణానికి సంబంధించిన కనీస అనుమతులుకూడా ఈ భవనానికి లేవన్నది విశ్వసనీయ సమాచారం. ఈ నేపథ్యంలో పర్యవేక్షణ చేపట్టాల్సిన టౌన్ ప్లానింగ్ అధికారులు, తనిఖీ నిర్వహించాల్సిన క్రింది స్థాయి సిబ్బంది నెలలుగా కొనసాగుతున్న భవనం వైపు తొంగి చూడకపోవడం ఆలోచించాల్సిన విషయం.

**సర్వే నంబర్ 80 నిఖార్సైన ఓ అక్రమాలపుట్ట...**

హఫీజ్పేట్ రెవెన్యూ పరిధి సర్వే నెంబరు 80(సుభాష్ చంద్రబోస్ నగర్ తదితర ప్రాంతాలు) ఓ భారీ అక్రమాల పుట్ట అని, ఇక్కడి నిర్మాణాలన్నీ కనీస ప్రమాణాలకు తోడు నిబంధనలనుసైతం పాటించిన దాఖలాలు లేవని స్థానికులు స్పష్టం చేస్తున్నారు. ఎవరు పడితే వారు, ఎక్కడపడితే అక్కడ స్థలాన్ని కబ్జా చేయడం రాత్రికి రాత్రే పునాదులు, వాటి మీద అంతస్తులను నిర్మించేస్తూ ఎవరు వెళ్లి అడిగినా చివరకు బెదిరింపులకు దిగుతూ దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని పరిసర ప్రాంతాల వాసులు దుయ్యబడుతున్నారు. ఇలాంటి అక్రమ నిర్మాణాలవల్ల భవిష్యత్తులో అస్తవ్యస్తమైన ప్రజా జీవనానికి తోడు పాలనాపరమైన ఇబ్బందులు సైతం తలెత్తే అవకాశం ఉన్నందున ఇప్పటికైనా సిఎంసి పట్టణ ప్రణాళికావిభాగం ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి ఎలాంటి రాజకీయాలకు తలొగ్గకుండా సుభాష్ చంద్రబోస్ నగర్ అక్రమాలపై ఉక్కు పాదం మోపి నిర్మాణాలను తొలగించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ముక్తకంఠంతో ఘోషిస్తున్నారు.

## ప్రతీ నీటి ప్రతి బొట్టునూ ఒడిసిపట్టాలి

### జిల్లా పంచాయతీ అధికారి జయసుధ

నవాబుపేట్ సెప్టెంబర్16( జనం సాక్షి):నవాబుపేట్ మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ గ్రామంలో ప్రతీ నీటి ప్రతి బొట్టును ఒడిసిపట్టి, భూగర్భ జలాలను పెంపొందించేలా చర్యలు చేపట్టాలని జిల్లా పంచాయతీ అధికారి జయసుధ సూచించారు.శుక్రవారం నవాబుపేట మండల కేంద్రంలో సర్పంచ్ గాజులగూడెం నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో ఎంపీడీఓ అనురాధ, ఎంపీఓ విజయ్కుమార్తో కలిసి జలసిరి కార్యక్రమంలో భాగంగా చేపడుతున్న బోరు బావుల రీఛార్జి నిర్మాణాలు, ఇంకుడు గుంతలను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తక్కువ వర్షపాతం కారణంగా భవిష్యత్తులో తాగు, సాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రభుత్వం ముందస్తు చర్యలలు చేపడుతోందన్నారు.వీబీ-జీ రామ్జీ పథకం కింద సామూహిక ఇంకుడు గుంతలు, పంట కుంటలు, బోరు బావుల రీఛార్జి నిర్మాణాలు,బావుల తవ్వకం వంటి పనులను ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని అధికారులకు సూచించారు.నీటి వనరుల సంరక్షణలో ప్రజాప్రతినిధులు,అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.నీటి నిల్వలు, భూగర్భ జలమట్టాల పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ నివేదికలు సమర్పించాలని సూచించారు.వర్షపు నీటిని వృథా కాకుండా ఒడిసిపట్టడం ద్వారా భూగర్భ జలాలను పెంపొందించవచ్చని తెలిపారు. నీటి సంరక్షణ ఆవశ్యకతపై పత్రికలు,సామాజిక మాధ్యమాల ద్వారా ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ ఏఈ విపుల్ తివారి, పంచాయతీ కార్యదర్శి నవనీత, వీబీజీ రామ్జీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## పేదింటి ఆడపడుచులకు అండగా కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్

### లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కాలె యాదయ్య

నవాబుపేట, అక్టోబర్ 16 ( జనం సాక్షి): మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో మండల డిప్యూటీ తాసిల్దార్ నవీన్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో మండల పరిధిలోని వివిధ గ్రామాల పేద కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తోందని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. శుక్రవారం నవాబ్ పేట్ మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల లబ్ధిదారులకు ఆయన చెక్కులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఆర్థిక ఇబ్బందులతో సతమతమయ్యే పేద కుటుంబాలకు ఆడపిల్లల వివాహ సమయంలో ఆర్థిక భరోసా కల్పించేందుకు ప్రభుత్వం ఈ పథకాలను అమలు చేస్తోందన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ రంగారెడ్డి,మండల అధ్యక్షులు రావుగారి వెంకట్ రెడ్డి,డిప్యూటీ తహసీల్దార్ నవీన్ కుమార్ రెడ్డి,సర్పంచులు జగన్ రెడ్డి,సంతోష్ రెడ్డి,శ్రీధర్ రావు,సాయన్న,డైరెక్టర్స్ నర్సింహా రెడ్డి,రాజశేఖర్ రెడ్డి,బోజిరెడ్డి,నాయకులు నాగిరెడ్డి,పరమేశ్వర్ చారి,రెవిన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## పిఆర్టియు రాష్ట్ర కార్యవర్గంలో ఇద్దరు మండల ఉపాధ్యాయులకు రెండవసారి అవకాశం

### రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులుగా కల్లూరు వెంకట్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా ఎండి.మేరాజ్





**బొంరాస్ పేట, అక్టోబరు 16 (జనం సాక్షి):** పిఆర్టియు రాష్ట్ర కార్యవర్గంలో ఇద్దరు మండల ఉపాధ్యాయులకు రెండవసారి అవకాశం లభించింది.మండల పరిధిలోని ఏర్పుమల్ల ప్రాథమికొన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కల్లూరు వెంకట్ రెడ్డి రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులుగా,బురాన్ ప్రాథమికొన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎండి.మేరాజ్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి తమ వంతు సహకారంగా కృషి చేస్తామన్నారు. మండల పరిధిలోని ఇద్దరు ఉపాధ్యాయులు రెండవసారి రాష్ట్ర కార్యవర్గంలో చోటు సంపాదించడం పట్ల మండల పిఆర్టియు అధ్యక్షులు అనిల్ కుమార్, ప్రధాన కార్యదర్శి శశిధర్, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.

## లాజిటెక్ స్థానిక తయారీ ప్రారంభం

**ఖైరతాబాద్, అక్టోబర్ 16 (జనం సాక్షి) :** 'మేక్ ఇన్ ఇండియా' దార్శనికతకు అనుగుణంగా లాజిటెక్ హరియాణాలోని మనేసర్లో స్థానిక తయారీ, అసెంబ్లీ కార్యకలాపాలను ప్రారంభించినట్లు లాజిటెక్ చీఫ్ సప్లై చైన్ ఆపరేషన్స్ ఆఫీసర్ చెనించెర్రీ, శుక్రవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తొలి దశలో వెబ్కామ్లు, పాయింటింగ్ డివైజ్లను ఉత్పత్తి చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంతో సరఫరా వ్యవస్థ సామర్థ్యం పెరిగి, భారతీయ వినియోగదారుల అవసరాలకు వేగంగా స్పందించవచ్చని సంస్థ తెలిపారు. లాజిటెక్ పర్సనల్ వర్క్ సొల్యూషన్స్ వైస్ ప్రెసిడెంట్, జనరల్ మేనేజర్ డెల్ఫిన్ డొన్నే, ఐఎంఈఏ ప్రాంతీయ డైరెక్టర్ పోలినా అనోఖినా, ఇండియా కంట్రీ హెడ్ మనోజ్ సహాయ్ ఈ విస్తరణలో కీలక పాత్ర పోషించారని తెలిపారు.

## ఆలయ భూమిని కాపాడాలి

### సీఎం ప్రజావాణిలో చిలకమఠం రామాలయ భూమిపై ఫిర్యాదు



**అల్వాల్, (జనంసాక్షి):** అల్వాల్ రైల్వేస్టేషన్ సమీపంలోని చిలకమఠం రామాలయ భూమిని ఆక్రమణల నుంచి కాపాడాలని కోరుతూ స్థానికులు, భక్తులు శుక్రవారం సీఎం ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. సర్వే నంబరు 169లోని సుమారు 20 గుంటల ఆలయ భూమిలో అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని ఆరోపిస్తూ ముఖ్యమంత్రి రేవంత్రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఆలయ భూమిని సర్వే చేసి హద్దులు నిర్ధారించాలని, ఫెన్సింగ్ ఏర్పాటు చేసి ఆక్రమణలను అడ్డుకోవాలని కోరారు. అక్రమ నిర్మాణాలపై విచారణ జరిపి చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఫిర్యాదుపై స్పందించిన ప్రజావాణి నోడల్ అధికారి.. ఆలయ భూమి ఆక్రమణలు, అక్రమ నిర్మాణాల ఆరోపణలపై విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని దేవాదాయ శాఖ కమిషనర్ను ఆదేశించారు. వినతిపత్రం అందజేసిన వారిలో సురేందర్రెడ్డి, పి. సుందర్రెడ్డి, డబ్ల్యూ. అనిల్రాజ్, పి. శ్రీనివాస్గౌడ్ ఉన్నారు.

## మూడుచింతలపల్లి మున్సిపాలిటీలో బతుకమ్మ సంబరాలు

- మహిళలకు బహుమతులు అందజేసి అభినందించిన మున్సిపల్ చైర్మన్ జాము రవి



**శామీర్ పేట్, అక్టోబర్ 16(జనం సాక్షి) :** మూడుచింతలపల్లి పురపాలక సంఘం కార్యాలయ ఆవరణలో పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ జాము రవి అధ్యక్షతన, మున్సిపల్ కమిషనర్ వెంకట గోపాల్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని బతుకమ్మ పండుగను ఉత్సాహంగా జరుపు కున్నారు.ఈ సందర్భంగా మహిళా సంఘాల సభ్యులు, ఆర్పీలు , ఓబీలు , మెప్మా సిబ్బంది, సాంస్కృతిక కళాకారులు సంప్రదాయ దుస్తుల్లో పాల్గొని బతుకమ్మ పాటలు, సాంస్కృతిక కార్య క్రమాలతో వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను ఆనందోత్సాహాల మధ్య నిర్వహించారు.కార్య క్రమంలో భాగంగా వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్న మహిళలను మున్సిపల్ చైర్మన్ జాము రవి అభినందించి, వారికి బహుమతులు అందజేశారు. మహిళలు ఐకమత్యంతో ముందుకు సాగుతూ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను భావితరా లకు అందించాలని ఆయన ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్లు దోసకాయల లతా, పెద్దిరెడ్డి శ్రీలత, కొల్లాస్ రాజు, ఆది అజయ్ కుమార్, ముద్దం పాపిరెడ్డి, మెరుపాటి గోవర్ధన్ రెడ్డి, పులి ప్రభాకర్, గూడ జంగారెడ్డి, నాయకులు ఇర్రి రవీందర్ రెడ్డి, బూరుగు యాదగిరి, భూమేష్ గౌడ్, వైద్యనాథ్ ,మెప్మా టీఎంసీ నర్సింహ, మహిళా సంఘాల ప్రతినిధులు, ఆర్పీలు, ఓబీలు, సాంస్కృతిక కళాకారులు, మున్సిపల్ శానిటేషన్ ఇన్స్పెక్టర్ మోహన్ సింగ్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ రాజేశ్వర్ రెడ్డి, గౌతమి, సిబ్బంది పురపాలక సంఘ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌కు క్షేత్రస్థాయిలో బలం పెంచడమే లక్ష్యం!

- బోడుప్పల్, చెంగిచెర్ల కాలనీల డివిజన్ కమిటీలు ప్రకటన
- పార్టీ బలోపేతానికి సమష్టిగా కృషి చేయాలి.. ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం ఇవ్వాలి: తోటకూర వజ్రేష్ యాదవ్



**బోడుప్పల్-జనంసాక్షి :** మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా పార్టీ నాయకత్వం అడుగులు వేస్తోంది. ఇందులో భాగంగా బోడుప్పల్, చెంగిచెర్ల, జవహర్‌నగర్, చంద్రపురి కాలనీల కాంగ్రెస్ పార్టీ డివిజన్ కమిటీలను మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు, మేడ్చల్ నియోజకవర్గ ఇన్‌చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ ప్రకటించారు. పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని పటిష్ఠం చేయడంతోపాటు, రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ విజయానికి అవసరమైన కార్యాచరణపై దృష్టి సారించారు. ఈ సందర్భంగా తోటకూర వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ నూతనంగా బాధ్యతలు చేపట్టిన కమిటీ సభ్యులు పార్టీ అభివృద్ధికి అంకితభావంతో పనిచేయాలని సూచించారు. ప్రజలతో మమేకమవుతూ వారి సమస్యలను గుర్తించి, పరిష్కారానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతోపాటు, ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా నిలవాలని సూచించారు. పదవులు అలంకారం కాదు.. ప్రజాసేవకు బాధ్యతలు అని పేర్కొన్న ఆయన, నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తూ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు.

క్షేత్రస్థాయిలో పార్టీకి ఉన్న ప్రజాదరణను మరింత పెంచి, రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయమే లక్ష్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. నూతన కమిటీల ఏర్పాటుతో ఆయా ప్రాంతాల్లో పార్టీ కార్యకలాపా లకు మరింత ఊపునివ్వాలని నాయకులు ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షుడు వేముల మహేష్ గౌడ్, బోడుప్పల్ మాజీ అధ్యక్షుడు పోగుల నర్సింహారెడ్డి, మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్, బోడుప్పల్ డివిజన్ అధ్యక్షుడు బొమ్మకు కళ్యాణ్, చెంగిచెర్ల డివిజన్ అధ్యక్షుడు పోగుల దిలీప్ రెడ్డి, జవహర్‌నగర్ డివిజన్ అధ్యక్షుడు శాంతి కోటేష్ గౌడ్, చంద్రపురి కాలనీ డివిజన్ అధ్యక్షుడు శ్రీకాంత్ యాదవ్, మేడ్చల్ బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్, జవహర్‌నగర్ మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డి, శెట్టి శ్రీనివాస్, మాజీ ప్రజాప్రతినిధులు, మాజీ కార్పొరేటర్లు, నూతన కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## అంగరంగ వైభవంగా దేవి నవరాత్రి ఉత్సవాలు

**కొడంగల్, అక్టోబర్ 16 (జనం సాక్షి):** మండల పరిధిలోని ఉడిమేశ్వరం గ్రామంలో దుర్గామాత నవరాత్రి ఉత్సవాల సందర్భంగా అమ్మవారి సన్నిధిలో అన్నదాన వితరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కొడంగల్ మున్సిపల్ చైర్మన్ నందారం ప్రశాంత్ పాల్గొని దుర్గామాతను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాదాన్ని వితరణ చేశారు. ఈ సందర్భంగా గ్రామంలో భక్తిశ్రద్ధలతో ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని, ఇలాంటి కార్యక్రమాలు ప్రజల్లో భక్తిభావాన్ని, ఐక్యతను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కొడంగల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సంజీవరెడ్డి, మండల ఉపాధ్యక్షుడు బాలరాజు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఆనంద్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ శంకర్ నాయక్, ఎన్కేపల్లి సర్పంచ్ బోయిని బాలరాజు, ఉడిమేశ్వరం సర్పంచ్ కుమ్మరి శ్రీనివాస్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు, యువకులు, భక్తులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఉజ్జయిని మహాకాళి అమ్మవారిని దర్శించుకున్న డాక్టర్ కోట నీలిమ

- బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక: డాక్టర్ కోట నీలిమ



హైదరాబాద్: దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పీసీసీ ఉపాధ్యక్షురాలు, సనత్‌నగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి డాక్టర్ కోట నీలిమ శుక్రవారం సికింద్రాబాద్‌లోని శ్రీ ఉజ్జయిని మహాకాళి అమ్మవారి ఆలయాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి ఆశీస్సులతో తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ప్రార్థించారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రజలకు బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

అనంతరం డాక్టర్ కోట నీలిమ మాట్లాడుతూ.. బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. ప్రకృతిని, పూలను ఆరాధిస్తూ మహిళలు ఎంతో వైభవంగా జరుపుకునే ఈ పండుగ తెలంగాణ ప్రత్యేకతను ప్రపంచానికి చాటిచెబుతుందని పేర్కొన్నారు. మహిళల ఐక్యత, ఆత్మగౌరవం, సాంస్కృతిక వారసత్వానికి బతుకమ్మ వేడుకలు నిదర్శనమని తెలిపారు. బతుకమ్మ, దసరా పండుగలను ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో, సంప్రదాయబద్ధంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. పండుగలు ప్రజల మధ్య ఐక్యత, సోదరభావాన్ని పెంపొందించడంతో పాటు మన సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. మహాకాళి అమ్మవారి ఆశీస్సులతో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని, ప్రతి కుటుంబంలో శాంతి, సంతోషాలు వెల్లివిరియాలని ప్రార్థించినట్లు డాక్టర్ కోట నీలిమ తెలిపారు.

## కాలుష్య నియంత్రణ మండలిలో కన్నుల పండువగా బతుకమ్మ సంబురాలు

- సంప్రదాయ వస్త్రధారణలో మహిళా ఉద్యోగుల ఆటపాటలు.. పర్యావరణ పరిరక్షణపై అవగాహన
- ప్రకృతిని కాపాడుకుంటూ పర్యావరణహితంగా పండుగలు జరుపుకోవాలి: అధికారులు



**సనత్‌నగర్ / అమీర్‌పేట, (జనంసాక్షి):** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ సంబురాలు సనత్‌నగర్‌లోని తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి (టీజీపీసీబీ) ప్రధాన కార్యాలయంలో కన్నుల పండువగా జరిగాయి. తెలంగాణ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో మహిళా ఉద్యోగులు సంప్రదాయ వస్త్రధారణలో ఉత్సాహంగా పాల్గొన్నారు. రంగురంగుల పూలతో అలంకరించిన బతుకమ్మలు, మహిళల ఆటపాటలతో కార్యాలయ ప్రాంగణం పండుగ శోభను సంతరించుకుంది. జలవనరులు కలుషితం కాకుండా చూడటంతో పాటు పర్యావరణానికి హాని కలిగించని పద్ధతుల్లో పండుగలు జరుపుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. తెలంగాణ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ కల్చరల్ సెక్రటరీ, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ అరుణ మాట్లాడుతూ, బతుకమ్మ వేడుకల్లో సహజసిద్ధమైన పూలనే ఉపయోగించాలని, ప్లాస్టిక్ అలంకరణలకు దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ బాధ్యులతో పాటు టీజీపీసీబీ ఇంజినీరింగ్, సైంటిఫిక్, అడ్మినిస్ట్రేషన్, అకౌంట్స్ తదితర విభాగాలకు చెందిన ఉద్యోగులు పాల్గొన్నారు.

# సీఐటీయూలో చేరిన 62 మంది

- ఓఆర్ఆర్, హెచ్ఎండిఏ కాంట్రాక్ట్ కార్మికులు
- కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలి
- కీసర టోల్‌గేట్ వద్ద కార్మికుల జనరల్ బాడీ సమావేశం



**కీసర, అక్టోబర్ 16 (జనంసాక్షి) :** కార్మికుల హక్కుల సాధన కోసం సీఐటీయూ నిరంతరం పోరాడుతోందని ఆ సంఘం కీసర మండల కార్యదర్శి బంగారు నర్సింగరావు తెలిపారు. శామీర్‌పేట, కీసర, ఘట్‌కేసర్ ఔటర్ రింగ్‌రోడ్డు పరిధిలో పనిచేస్తున్న 62 మంది హెచ్ఎండీఏ కాంట్రాక్ట్ కార్మికులు సీఐటీయూలో చేరినట్లు వెల్లడించారు. కీసర టోల్‌గేట్ వద్ద నిర్వహించిన కార్మికుల జనరల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడారు.

ఔటర్ రింగ్‌రోడ్డు పరిధిలోని కాంట్రాక్ట్ కార్మికులకు నెలకు రూ.26 వేల కనీస వేతనం ఇవ్వాలని నర్సింగరావు డిమాండ్ చేశారు. ప్రతి నెల ఒకటో తేదీన కార్మికుల బ్యాంకు ఖాతాల్లో వేతనాలు జమ చేయాలని, ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యాలు కల్పించాలని కోరారు. వారాంతపు సెలవులు అమలు చేయడంతోపాటు తొమ్మిది రకాల భద్రతా పరికరాలు అందించాలని అన్నారు. అర్బన్ ఫారెస్ట్రీ, పార్కులు, ఇంజినీరింగ్, పారిశుద్ధ్య విభాగాల్లో పనిచేస్తున్న కార్మికులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్టు గడువు ముగిసినా కార్మికులను తొలగించకుండా యథావిధిగా కొనసాగించాలని కోరారు.

# దేవీ నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న మాజీ మంత్రి తలసాని

- సనత్‌నగర్, అమీర్‌పేట ఆలయాల్లో ప్రత్యేక పూజలు
- ప్రజలంతా ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలి



**అమీర్‌పేట, అక్టోబర్ 16 (జనంసాక్షి):** అమ్మవారి ఆశీస్సులతో విస్తారంగా వర్షాలు కురిసి, పాడిపంటలు సమృద్ధిగా పండాలని, ప్రజలంతా ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆకాంక్షించారు. దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం సనత్‌నగర్, అమీర్‌పేట డివిజన్ల పరిధిలోని పలు ఆలయాలను సందర్శించి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

**సెవెన్ టెంపుల్స్‌లో చండీహోమం పూర్ణాహుతి**

సనత్‌నగర్‌లోని సెవెన్ టెంపుల్స్‌ను సందర్శించిన తలసాని శ్రీనివాస్ యాదవ్‌కు ఆలయ పండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో నిర్వహించిన చండీహోమం పూర్ణాహుతి కార్యక్రమంలో పాల్గొన్నారు. సరస్వతీ దేవి అలంకారంలో దర్శనమిచ్చిన అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం పండితులు తీర్థప్రసాదాలు అందజేసి వేదమంత్రాలతో ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ సత్యనారాయణ, డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు కొలన్ బాల్‌రెడ్డి, నాయకులు నిమ్మల సురేష్ గౌడ్, కరుణాకర్ రెడ్డి, రాజేష్ ముదిరాజ్, రమేష్ గౌడ్, పీయూష్ గుప్తా, బాలరాజ్, అర్జున్ గౌడ్, రవి, ఖలీల్, పురుషోత్తం, ఫైజల్, జమీర్ తదితరులు పాల్గొన్నారు.

**వినాయక ఆలయంలో చిన్నారులకు పలకలు, నోట్‌బుక్‌ల పంపిణీ**

అమీర్‌పేట డివిజన్ పరిధిలోని ఎస్ఆర్ నగర్‌లో ఉన్న శ్రీ వినాయక టెంపుల్‌ను తలసాని సందర్శించి రాజరాజేశ్వరి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి, పూజల అనంతరం తీర్థప్రసాదాలు అందజేసి ఆశీర్వచనం చేశారు. మూలా నక్షత్రాన్ని పురస్కరించుకుని ఆలయ ప్రాంగణంలో చిన్నారులకు పలకలు, నోట్‌బుక్‌లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ నరేందర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి, డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు హన్మంతరావు, నాయకులు నామన సంతోష్ కుమార్, దాడి ప్రవీణ్ రెడ్డి, కూతురు నర్సింహ, గుడిగే శ్రీనివాస్ యాదవ్, వేణు గౌడ్, బాబా, శేఖర్, ఉత్తమ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఎస్ఆర్ నగర్‌లో జై భవాని యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపాన్ని తలసాని శ్రీనివాస్ యాదవ్ సందర్శించారు. అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# అక్టోబర్ 26న 'ఛలో హైదరాబాద్'ను జయప్రదం చేయండి

- సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి కె.ఉన్నీకృష్ణన్
- స్కీమ్ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 16 (జనంసాక్షి)** అంగన్‌వాడీ, ఆశా, మధ్యాహ్న భోజన పథక కార్మికుల న్యాయమైన సమస్యలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే పరిష్కరించాలని సీఐటీయూ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా సహాయ కార్యదర్శి కె.ఉన్నీకృష్ణన్ డిమాండ్ చేశారు.

అక్టోబర్ 26న హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద నిర్వహించనున్న 'ఛలో హైదరాబాద్' మహాధర్నాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ మేరకు శుక్రవారం జిల్లా కలెక్టర్, జిల్లా సంక్షేమ అధికారి (డీడబ్ల్యూఓ), జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి (డీఎంహెచ్‌వో) కార్యాలయాల్లో ఆందోళన నోటీసులతో కూడిన వినతిపత్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా ఉన్నీకృష్ణన్ మాట్లాడుతూ.. ఐసీడీఎ స్, ఎన్‌హెచ్‌ఎం, మధ్యాహ్న భోజన పథకాల్లో ఏళ్ల తరబడి సేవలం దిస్తున్న స్కీమ్ వర్కర్లకు కనీస వేతనాలు కల్పించకుండా ప్రభుత్వాలు శ్రమదోపిడీకి పాల్పడుతున్నాయని విమర్శించారు. కార్మిక చట్టాల ప్రకారం దక్కాల్సిన హక్కులను అమలు చేయకుండా చాలీచాలని వేతనాలతో పనిచేయించుకోవడం అన్యాయమన్నారు. స్కీమ్ వర్కర్ల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వాలు నిర్లక్ష్యాన్ని వీడాలని కోరారు. స్కీమ్ వర్కర్లను వెంట నే పర్మినెంట్ చేయాలని, బడ్జెట్ కేటాయింపులు పెంచాలని సీఐటీయూ డిమాండ్ చేసింది. అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లు, ఆశా వర్కర్లు, మధ్యాహ్న భోజన కార్మికులకు రాబోయే పీఆర్సీలో నెలకు రూ.30 వేల కనీస వేతనం నిర్ణయించాలని కోరింది. కార్మికులు, విద్యార్థులకు నష్టం కలిగించే నూతన జాతీయ విద్యావిధానాన్ని రద్దు చేయాలని, ఆశా వర్కర్లపై భారం మోపుతున్న యాంటీనేటల్ కేర్ (ఏఎన్‌సీ) లక్ష్యాలను తొలగించాలని డిమాండ్ చేసింది.

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో స్కీమ్ వర్కర్లకు ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేయాలని స్పష్టం చేసింది. జిల్లాలోని అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లు, ఆశా వర్కర్లు, మధ్యాహ్న భోజన కార్మికులు, ఇతర స్కీమ్ వర్కర్లు అక్టోబర్ 26న పెద్ద సంఖ్యలో ఇందిరాపార్క్ వద్దకు తరలిరావాలని సీఐటీయూ జిల్లా కమిటీ పిలుపునిచ్చింది. ఐక్య పోరాటాలతోనే హక్కులను సాధించుకోగల మని, మహాధర్నాను విజయవంతం చేయాలని కోరింది.

## రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదేశాలతో దీక్ష విరమణకు రంగం సిద్ధం

- 113 రోజుల అలుపెరగని పోరాటం
- ఎట్టకేలకు స్పందించిన ప్రభుత్వం!
- దీక్షా శిబిరానికి చేవెళ్ల కాంగ్రెస్ అసెంబ్లీ ఇన్‌చార్జ్ భీమ్ భరత్
- నేడు దీక్ష విరమణకు చర్యలు



**మొయినాబాద్ జనం సాక్షి :** 113 రోజుల సుదీర్ఘ పోరాటం..! 113 రోజుల మొక్కవోని పట్టుదల..! తమ హక్కుల సాధన కోసం వెనక్కి తగ్గకుండా సాగించిన నిరవధిక దీక్ష ఎట్టకేలకు కీలక మలుపునకు చేరుకుంది.మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని హిమాయత్‌నగర్ గ్రామ సర్వే నంబర్ 151కు సంబంధించిన సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన నిరవధిక దీక్ష నేటితో 113వ రోజుకు చేరుకుంది. న్యాయం కోసం 113 రోజులుగా సాగుతున్న ఈ పోరాటం ప్రభుత్వ దృష్టికి చేరడంతో, తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పందించి, సమస్య పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. మంత్రి ఆదేశాల మేరకు చేవెళ్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇన్‌చార్జ్ భీమ్ భరత్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఇతర ముఖ్య నాయకులు దీక్షా శిబిరానికి విచ్చేశారు. ఈ సందర్భంగా 113 రోజులుగా దీక్ష చేస్తున్న బాధితులతో నేరుగా మాట్లాడి,వారి సమస్యలను, డిమాండ్లను తెలుసుకొని, సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం తరపున చొరవ తీసుకునే దిశగా చర్చలు జరపనున్నారు.113 రోజులుగా ఎండనకా, వాననకా, ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొంటూ న్యాయం కోసం పోరాడుతున్న బాధితుల ఆవేదనకు శాశ్వత పరిష్కారం లభించాల్సిన అవసరం ఉంది.దీక్ష విరమణతోనే సమస్య ముగిసినట్లు కాదని, సర్వే నంబర్ 151కు సంబంధించిన సమస్యలకు పూర్తిస్థాయిలో పరిష్కారం లభించినప్పుడే ఈ 113 రోజుల పోరాటానికి నిజమైన న్యాయం జరిగినట్లవుతుందని దీక్ష చేస్తున్న బాధితులు భావిస్తున్నారు.

## మూడు కాలనీల ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు



**బోడుప్పల్-జనంసాక్షి :**సద్దుల బతుకమ్మ, దసరా పండుగలను పురస్కరించుకుని గణేష్ నగర్, విష్ణుపురి ఎన్‌క్లేవ్, శ్రీరామ్ ఆర్టీసీ కాలనీలకు చెందిన మహిళల ఆధ్వర్యంలో ఈ నెల 18న ఆదివారం బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించనున్నారు. మూడు కాలనీల మహిళలు ఒకే వేదికపై కలిసి బతుకమ్మ వేడుకల్లో పాల్గొననున్నారు. 16వ డివిజన్ మాజీ కార్పొరేటర్ బండి రమ్య సతీష్ గౌడ్ ఆధ్వర్యంలో గణేష్ నగర్‌లోని శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద ఈ కార్యక్రమం జరగనుంది. ఈ సందర్భంగా మూడు కాలనీలకు చెందిన ఆడపడుచులు రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి, సాంప్రదాయబద్ధంగా నిర్వహించే సంబరాల్లో పెద్ద సంఖ్యలో పాల్గొనాలని నిర్వాహకులు కోరారు. అందంగా అలంకరించి తీసుకొచ్చిన బతుకమ్మలకు మొదటి బహుమతిగా రూ.3,116, రెండో బహుమతిగా రూ.2,116, మూడో బహుమతిగా రూ.1,116 అందజేయనున్నారు. బతుకమ్మలను పేర్చి తీసుకొచ్చే మహిళలందరికీ బహుమతులు అందించనున్నట్లు తెలిపారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను మూడు కాలనీల మహిళలు ఒకే చోట కలిసి జరుపుకోవడం ద్వారా ఐకమత్యాన్ని చాటాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు. మహిళలు తమ ఇళ్ల వద్ద బతుకమ్మ ఆడుకున్న అనంతరం శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్దకు చేరుకుని సామూహిక బతుకమ్మ వేడుకల్లో పాల్గొనాలని కోరారు. గణేష్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ సభ్యులు, మూడు కాలనీల సంక్షేమ సంఘాల ప్రతినిధులు, కాలనీ పెద్దలు, మహిళలు సమన్వయంతో వ్యవహరించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు. సద్దుల బతుకమ్మ, దసరా పండుగలను పురస్కరించుకుని మూడు కాలనీల్లో పండుగ వాతావరణం నెలకొనేలా సంబరాలను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.ఈ కార్యక్రమం లో మూడు కాలనీ అధ్యక్ష,కార్యదర్శులు,కాలనీల మహీళలు,పెద్దలు,యువకులు పాల్గొని కార్యక్రమం విజయవంతం చేయగలరు

## శ్రీ చీర్యాల లక్ష్మీ నృసింహ స్వామిని దర్శించుకున్న మాజీ మంత్రి బసవరాజ్ సారయ్య



**కీసర, అక్టోబర్ 16 (జనంసాక్షి) :** దేవి శరన్నవరాత్రుల సందర్భంగా శుక్రవారం మాజీ మంత్రి, ఎమ్మెల్సీ బసవరాజ్ సారయ్య కుటుంబ సమేతంగా శ్రీ చీర్యాల లక్ష్మీ నృసింహ స్వామివారిని దర్శించుకున్నా రు. ఈ సందర్భంగా ఆలయ ఫౌండర్, చైర్మన్ మల్లారపు లక్ష్మీనారాయణ వేద పండితులతో కలిసి ఆయనకు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు.అనంతరం బసవరాజ్ సారయ్య స్వామివారికి పుష్పార్చన నిర్వహించి, ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం ఆలయ కల్యాణ మండపంలో ఆయనకు స్వామివారి శేష వస్త్రాలు, తీర్థప్రసాదాలు అందజేశారు. స్వామివారి చిత్రపటాన్ని బహూకరించి వేద పండితుల ఆశీర్వచనాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త శ్రీహరి, ఆలయ ప్రతినిధులు, వేద పండితులు తదితరులు పాల్గొన్నారు.

## బంట్వారం మండలంలో అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి. డిఆర్‌డిఓ



**బంట్వారం అక్టోబర్ 16 జనం సాక్షి** బంట్వారం మండలంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను త్వరగా పూర్తిచే యాలని డీఆర్డీవో శ్రీనివా సులు సూచించారు. మద్వా పూర్, రొంపల్లి, నాగ్వరం గ్రామాల్లో కొనసాగుతున్న పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్మాణం పనుల్లో నాణ్యత తప్పనిసరిగా పాటించాలన్నారు. అర్హులైన ప్రతీ ఒక్కరికీ పింఛన్లు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఆయన వెంట ఎంపీడీవో రాములు, ఎంపీవో నాగరాజు, ఏపీవో సుధాకర్, ఏపీఎం ఆనంద్ ఉన్నారు.

## ఎత్తిపోతల పథకం ద్వారా భూములు నష్టపోతున్న రైతులకు రూ.50 లక్షల పరిహారం ఇవ్వాలి

**రోడ్డు విస్తరణలో ఇండ్లు కోల్పోతున్న పేదలకు 200 గజాల ప్లాట్,పరిహారం ఇచ్చాకే పనులు మొదలు పెట్టాలి**

**సీఎం రేవంత్ రెడ్డికి మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి డిమాండ్**



**బొంరాస్ పేట, అక్టోబర్ 16 (జనం సాక్షి):** మక్తల్, నారాయణపేట,కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు ద్వారా భూములు కోల్పోతున్న రైతులకు ఎకరాకు 50 లక్షల పరిహారం ప్రభుత్వం ఇవ్వాలని కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి డిమాండ్ చేశారు. శంషాబాద్ లో భూములు కోల్పోతున్న రైతులకు ఎకరాకు కోటి రూపాయలు అందజేస్తున్నారని, కొడంగల్ రైతులకు ఇవ్వకపోవడం ఏమిటని సీఎం రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు.కాలువ నిర్మాణం కోసం భూములు కోల్పోతున్న ఆయా గ్రామాల చెరువులను నింపడం ద్వారా ఆయా గ్రామాల రైతులకు ప్రయోజనం చేకూరుతుందని క్రింది నుండి కాలువను తీసుకువెళ్లడం ద్వారా రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని, కాలువ డిజైన్ మార్చాలని డిమాండ్ చేశారు. రోడ్డు విస్తరణలో భాగంగా నియోజకవర్గంలో ఇండ్లు కోల్పోతున్న పేద ప్రజలకు 200 గజాల ప్లాట్, పరిహారము పెంచి అందజేసిన తర్వాతే రోడ్డు పనులు ప్రారంభించాలని డిమాండ్ చేశారు. కొడంగల్ ప్రజలకు ముందు నువ్వు ఎమ్మెల్యేవు ఆ తర్వాతే ముఖ్యమంత్రివి ఇండ్లు కోల్పోయే బాధితులకు న్యాయం చేయాలన్నారు.ఈకార్యక్రమంలో మండల అధ్యక్షులు కోట్ల యాదగిరి, నాయకులు మహేందర్ రెడ్డి ,నారాయణరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## కేజేఆర్ గార్డెన్స్ పై అధికారుల కొరడా..

**కంటోన్మెంట్ జనంసాక్షి) :** కంటోన్మెంట్ ప్రాంతంలోని కేజేఆర్ గార్డెన్ ను కంటోన్మెంట్ అధికారులు పూర్తిస్థాయిలో కూల్చి వేశారు. 218 బంగ్లాలో అక్రమంగా ఫంక్షన్ హాల్‌లో నిర్మించి వ్యాపారం నిర్వహిస్తున్న వారిపై కంటోన్మెంట్ అధికారులు కొరడా ఝులి పించారు. అనధికారికంగా అక్రమ నిర్మాణాలతో పాటు ఫంక్షన్ హాల్ నిర్మాణం చేపట్టి వ్యాపార వాణిజ్య కలపాలు నిర్వహిస్తున్న భవనాలను అధికారులు జెసిబి ల సహాయంతో నేలమట్టం చేశారు. 1996 నుండి ఈ అక్రమ నిర్మాణానికి సంబంధించి కోర్టులో కేసులు నడుస్తుండగా ఇటీవల కంటోన్మెంట్ బోర్డు అధికారులకు అనుకూలంగా తీర్పు రావడంతో కోర్టు ఆదేశాల మేరకు అధికారులు చర్యలకు ఉపక్రమించారు. ఉదయం నుండే కంటోన్మెంట్ యంత్రాంగం పెద్ద ఎత్తున కేజేఆర్ గార్డెన్ కు చేరుకుని జెసిబిల సహాయంతో కూల్చివేతలు చేశారు.

## కీసరలో ఘనంగా అన్నప్రసాద వికరణ

– అన్నదాత పిన్నింటి ప్రవీణ్ రెడ్డికి ఘన సన్మానం



**కీసర,అక్టోబర్ 16 (జనంసాక్షి) :** అక్టోబర్ 16శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా కీసర గ్రామంలోని కల్యాణ మండపం వద్ద దుర్గామాత ఆలయంలో అన్నదాత పిన్నింటి ప్రవీణ్ రెడ్డి ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. అమ్మ వారి ఉత్సవాలకు విచ్చేసిన భక్తులకు అన్నప్రసాదం అందించడం ద్వారా ప్రవీణ్ రెడ్డి సేవాభావాన్ని చాటుకున్నారు. పండుగ వేళ భక్తులకు అన్నదానం చేయడం అభినందనీ యమని పలువురు పేర్కొన్నారు. ఈ సందర్భంగా కీసర గ్రామ మాజీ ఎంపీటీసీ బలిదే రమేష్ గుప్తా పిన్నింటి ప్రవీణ్ రెడ్డిని ఘనంగా సన్మానించారు. అమ్మవారి ఆశీస్సులు ఆయనపై ఎల్లప్పుడూ ఉండాలని, భవిష్యత్తులోనూ మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడుతూ సమాజసేవ లో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కీసర మండల సామాజిక సేవా కార్యకర్త తుడుం శ్రీనివాస్, మెట్టు పరమేశ్ యాదవ్, శ్రీనివాస్, నరహరి, మిట్టపల్లి అనిల్ గౌడ్, రెడ్డబోయిన మధుకర్ ముదిరాజ్, రాగుల రమేష్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.



# నాగారంలో బతుకమ్మ.. దాండియా సందడి

## అనంతరెడ్డి ఆధ్వర్యంలో వేడుకలకు ఏర్పాట్లు పూర్తి

- ముఖ్య అతిథిగా హరీశ్‌రావు.. ప్రత్యేక ఆకర్షణగా మధుప్రియ ప్రదర్శనలు
- అభివృద్ధి, సేవా కార్యక్రమాలతో గుర్తింపు..

కీసర, అక్టోబర్ 16 (జనంసాక్షి)

బతుకమ్మ, దాండియా సంబురాలకు నాగారం ముస్తాబైంది. మాజీ కౌన్సిలర్ కౌకుట్ల అనంతరెడ్డి ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం 6 గంటలకు వేడుకలు నిర్వహించనున్నారు. ముఖ్య అతిథిగా మాజీ మంత్రి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు హరీశ్‌రావు హాజరుకానుండగా.. ప్రముఖ గాయని మధుప్రియ సాంస్కృతిక ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయి. పలువురు ప్రజాప్రతినిధులు, రాజకీయ ప్రముఖులు పాల్గొననున్నారు.









### సంప్రదాయాలకు పెద్దపీట

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను చాటిచెప్పడంతోపాటు ప్రజల మధ్య ఐక్యతను పెంపొందించాలనే ఉద్దేశంతో బతుకమ్మ, దాండియా వేడుకలను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. మహిళలు, యువత, కుటుంబాలు పెద్ద సంఖ్యలో పాల్గొనేలా ఏర్పాట్లు చేశారు. ప్రముఖుల రాక, మధుప్రియ ప్రదర్శనలతో వేడుకలకు ప్రత్యేక శోభ చేకూరనుంది.

### అభివృద్ధి పనుల్లో చొరవ

నాగారం మున్సిపాలిటీ ఆరో వార్డు కౌన్సిలర్‌గా పనిచేసిన అనంతరెడ్డి.. కాలనీల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేశారు. విద్యుత్ దీపాలు, ట్రాన్స్‌ఫార్మర్లు, డ్రైనేజీ, సీసీ రోడ్లు, తాగునీటి సదుపాయాల మెరుగుదలకు ప్రాధాన్యమిచ్చారు. శిల్పానగర్, శిల్పా హుడా లేఅవుట్ పరిధిలో పార్కులు, వాకింగ్ ట్రాక్‌లు, ఓపెన్ జిమ్‌ల అభివృద్ధికి చొరవ చూపారు. డ్రైనేజీ ఔట్‌లెట్ సమస్య పరిష్కారంపైనా దృష్టి సారించారు.

### విద్యా హబ్‌గా శిల్పానగర్

విద్యాలయాలతో శిల్పానగర్ అభివృద్ధికి మరో మెట్టు శిల్పానగర్ పరిధిలో దాదాపు పది పాఠశాలలు ఏర్పాటవడంతో ఈ ప్రాంతం ఎడ్యుకేషన్ హబ్‌గా ఎదుగుతోంది. చుట్టుపక్కల కాలనీల విద్యార్థులకు విద్యాసౌకర్యాలు చేరువవుతున్నాయి. విద్యాసంస్థల రాకతో శిల్పానగర్ అభివృద్ధికి మరింత ఊతం లభిస్తోంది.

### కరోనా వేళ సేవలు

కరోనా కష్టకాలంలో పేద కుటుంబాలకు బియ్యం, నిత్యావసర సరుకులు, కూరగాయలు పంపిణీ చేశారు. మాస్కులు, శానిటైజర్లు అందించి బాధిత కుటుంబాలకు అండగా నిలిచారు. అభివృద్ధి పనులతోపాటు సామాజిక సేవా కార్యక్రమాల్లోనూ పాల్గొంటూ స్థానికులతో అనుబంధాన్ని కొనసాగిస్తున్నారు. బతుకమ్మ, దాండియా వేడుకలను ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న అనంతరెడ్డి రాజకీయ భవిష్యత్తుపై నాగారంలో చర్చ మొదలైంది. రాబోయే మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో కార్పొరేటర్‌గా పోటీ చేస్తారనే ప్రచారం సాగుతోంది. అయితే, తన రాజకీయ నిర్ణయంపై అనంతరెడ్డి నుంచి అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది.



# కీసరలో ఘనంగా అన్నప్రసాద వితరణ

## అన్నదాత పిన్నింటి ప్రవీణ్ రెడ్డికి ఘన సన్మానం

**కీసర,అక్టోబర్ 16 (జనంసాక్షి) :** శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా కీసర గ్రామంలోని కల్యాణ మండపం వద్ద దుర్గామాత ఆలయంలో అన్నదాత పిన్నింటి ప్రవీణ్ రెడ్డి ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. అమ్మవారి ఉత్సవాలకు విచ్చేసిన భక్తులకు అన్నప్రసాదం అందించడం ద్వారా ప్రవీణ్ రెడ్డి సేవాభావాన్ని చాటుకున్నారు. పండుగ వేళ భక్తులకు అన్నదానం చేయడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. ఈ సందర్భంగా కీసర గ్రామ మాజీ ఎంపీటీసీ బలిదే రమేష్ గుప్తా పిన్నింటి ప్రవీణ్ రెడ్డిని ఘనంగా సన్మానించారు. అమ్మవారి ఆశీస్సులు ఆయనపై ఎల్లప్పుడూ ఉండాలని, భవిష్యత్తులోనూ మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడుతూ సమాజసేవలో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కీసర మండల సామాజిక సేవా కార్యకర్త తుడుం శ్రీనివాస్, మెట్టు పరమేశ్ యాదవ్, శ్రీనివాస్, నరహరి, మిట్టపల్లి అనిల్ గౌడ్, రెడ్డబోయిన మధుకర్ ముదిరాజ్, రాగుల రమేష్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# కీసర నూతన సీఐగా ఎన్.ఎలక్షన్ రెడ్డి బాధ్యతల స్వీకరణ



**కీసర, అక్టోబర్ 16 (జనంసాక్షి) :** కీసర పోలీస్ స్టేషన్ నూతన సీఐగా ఎన్. ఎలక్షన్ రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. ఇంతకుముందు కంటోన్మెంట్ ఎస్ఓటీ సీఐగా పనిచేసిన ఆయన బదిలీపై కీసర పోలీస్ స్టేషన్‌కు వచ్చారు. నూతన సీఐగా బాధ్యతలు చేపట్టిన ఎలక్షన్ రెడ్డికి పోలీస్ స్టేషన్ సిబ్బంది పుష్పగుచ్ఛాలు అందజేసి స్వాగతం పలికారు. పలువురు వివిధ పార్టీల నాయకులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

# దుర్గామాత ఆశీస్సులతో ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలి

## బీజేవైఎం జోనల్ ఇన్‌చార్జ్ హిమాంశు శ్రీవాస్తవ



**కీసర, అక్టోబర్ 16 (జనంసాక్షి) :** దుర్గామాత ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని బీజేవైఎం జోనల్ ఇన్‌చార్జ్ హిమాంశు శ్రీవాస్తవ ఆకాంక్షించారు. దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా కీసర సర్కిల్ దమ్మాయిగూడ డివిజన్ పరిధిలోని ఠాకూర్స్ కాలనీలో క్రాంతి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపాన్ని శుక్రవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వాదం తీసుకున్నారు. అనంతరం హిమాంశు శ్రీవాస్తవ మాట్లాడుతూ.. శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తి, ఆధ్యాత్మికతకు ప్రతీకలని పేర్కొన్నారు. ఉత్సవాల నిర్వహణతో ప్రజల్లో భక్తిభావం, ఐక్యత, సోదరభావం పెంపొందుతాయని తెలిపారు. భక్తిశ్రద్ధలతో దుర్గామాత ఉత్సవాలను నిర్వహిస్తున్న క్రాంతి యూత్ అసోసియేషన్ సభ్యులను అభినందించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు హిమాంశు శ్రీవాస్తవను శాలువాతో సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర పదాధికారి విక్రమ్ సింగ్ ఠాకూర్, క్రాంతి యూత్ అసోసియేషన్ సభ్యులు, స్థానిక భక్తులు పాల్గొన్నారు.

# ప్రకృతిని ఆరాధించే పండుగ బతుకమ్మ

## మేడ్చల్ జిల్లా కలెక్టరేట్లో ఘనంగా బతుకమ్మ వేడుకలు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 16 (జనంసాక్షి)**

బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని జిల్లా విద్యాశాఖ అధికారి రేణుక అన్నారు. ప్రకృతిలో లభించే గునుగు, తంగేడు, రుద్రాక్ష, బంతి, చామంతి తదితర రకరకాల పూలతో బతుకమ్మలను పేర్చి, వాటిని నీటిలో నిమజ్జనం చేయడం ప్రకృతిని ఆరాధించడంతోపాటు పర్యావరణ పరిరక్షణకు ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో శుక్రవారం జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. చీఫ్ ప్లానింగ్, జిల్లా విద్యాశాఖ, జిల్లా సహకార శాఖ, ఐసీడీఎస్, డీఐఈఓ, ఆర్అండ్‌బీ, జిల్లా సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా జరిగాయి. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా రంగురంగుల పూలతో బతుకమ్మలను అలంకరించి, సంప్రదాయ పాటలు, నృత్యాలతో సంబరాలు నిర్వహించారు. జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో నాగారం, రాంపల్లిలోని సెరెనిటీ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు నోముల వసంత, జంగిరెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని బతుకమ్మ సంబరాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు.










మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా బతుకమ్మ సంబరాలు

# అమ్మవారికి గూడూరు సమత మహేష్ గౌడ్ ప్రత్యేక పూజలు

## మాజీ సర్పంచ్ అశోక్ గౌడ్ ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ



**కీసర, అక్టోబర్ 16 (జనంసాక్షి) :** శ్రీ దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నాగారం మాజీ సర్పంచ్ గూడూరు అశోక్ గౌడ్ ఆధ్వర్యంలో 28వ దుర్గామాత పూజా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. నాగారం డివిజన్ పరిధిలోని ఓల్డ్ విలేజ్‌లో ఉన్న కోట మైసమ్మ ఆలయం వద్ద ప్రతిష్ఠించిన అమ్మవారు శుక్రవారం శ్రీ సరస్వతి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా కోట మైసమ్మ ఆలయ ట్రస్ట్ బోర్డు సభ్యులు గూడూరు సమత మహేష్ గౌడ్ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దుర్గామాత కటాక్షంతో పట్టణ ప్రజలందరూ సుఖసంతోషాలతో, సుభిక్షంగా ఉండాలని ప్రార్థించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ కోట మైసమ్మ ఆలయ చైర్మన్ గూడూరు పెంటయ్య గౌడ్, గూడూరు కృష్ణగౌడ్, గూడూరు ప్రభాకర్ గౌడ్, గూడూరు శ్రీనివాస్ గౌడ్, గూడూరు ఆంజనేయులు గౌడ్, గూడూరు చక్రపాణి గౌడ్, గూడూరు రమేష్ గౌడ్, గూడూరు సతీష్ గౌడ్, నాగారం డివిజన్ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు ముప్పు శ్రీనివాస్ రెడ్డి, బీజేపీ సీనియర్ నాయకుడు బైరెడ్డి మల్లారెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు కౌకుట్ల కృష్ణారెడ్డి, చిన్నంరాజు సతీష్ గౌడ్, గణపురం వెంకట్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, దాసోహం నర్సింగ్, ముద్రగణం మహేష్ యాదవ్, అంజిరెడ్డి, కొండల్ రెడ్డి, మల్లేష్ యాదవ్, పంగ సంతోష్, గూడూరు అవినాష్ గౌడ్, నితీష్ గౌడ్, గూడూరు అభిరామ్ గౌడ్, గూడూరు కౌశిక్ గౌడ్‌తో పాటు పలువురు భక్తులు పాల్గొన్నారు.

